https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 36 | కర్నూలు | శుక్రవారం మార్చి 13 2026


Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

మరిన్ని కథనాల కోసం యుట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. షేర్, సబ్‌స్క్రైబ్, లైక్.



# సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా పనిచేయాలి..

## కలెక్టర్లకు సీఎం సూచనలు



అమరావతి, మార్చి 12 (శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండోరోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ సచివాలయంలో జరిగింది. ఈ కాన్ఫరెన్సులో సూపర్ సిక్స్, సంక్షేమ పథకాల అమలుపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. సూపర్ సిక్స్, సంక్షేమం, ఆదాయార్జన శాఖలు, విద్య, వైద్యం, నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడుల అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. సంపద సృష్టితో పాటు ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు అందేలా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి క్యాలెండర్ విడుదల చేస్తామని ప్రకటించారు. కుటుంబ సాధికారిత సాధించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ పథకాల లబ్ధిదారులకు ప్రజాప్రతినిధుల ద్వారా సంక్షేమ లేఖలు అందివ్వాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ పథకాలను పారదర్శకతతో అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంక్షేమ పథకాల గురించి పేదలకు తెలియజేసేలా లేఖలు ఇవ్వాలని నిర్ణయించారు. పెట్టుబడుల గురించి ఆలోచించినట్లే... పేదల గురించి ఆలోచించాలని సూచించారు. త్వరలో సంక్షేమ క్యాలెండర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.సంక్షేమ పథకాల అమలుకు సంబంధించి ఓ లేఖను లబ్ధిదారులకు అందించేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. లబ్ధిదారులకు ప్రతీ నెలా ఏం లబ్ధి కలిగిందో తెలియజేయాలని సూచించారు. ఏ కుటుంబానికి ఏం లబ్ధి కలిగిందో తెలిస్తే అంతా పారదర్శకంగా ఉంటుందని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం అందించే పెన్షన్, ఉచిత సిలిండర్, తల్లికి వందనం, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటివి లబ్ధిదారులకు తెలియాలని సూచించారు. దీపం 2.0 పథకానికి డిజిటల్ ఓచర్ జారీ చేసే అంశాన్ని పరిశీలించాలని అన్నారు. డీబీటీ పథకాల్లో ప్రోగ్రామబుల్ వోచర్లను లబ్ధిదారులకు ఇస్తే వారు వినియోగించుకుంటారన్నారు. మార్చి 9వ తేదీ నాటికి ఏపీఎస్ ఆర్టీసీ ద్వారా 50.45 కోట్ల ప్రయాణాలను మహిళలు చేశారని.. రూ.1775 కోట్లను ప్రభుత్వం ఆర్టీసీకి రీయింబర్స్‌మెంట్ చేశామని వివరించారు. డ్వాక్రా, మెప్మా సంఘాల సేవలను వినియోగించుకుని పీ4తో సహా జీరో పావర్టీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా చేపట్టాలని దిశానిర్దేశం చేశారు.అన్నదాత సుఖీభవ ద్వారా రేపు మూడో విడత నిధులు విడుదల చేస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. అన్నాక్యాంటీన్ల ద్వారా 7.5కోట్ల భోజనాలు ఇప్పటి వరకూ పేదలకు అందించగలిగామని చెప్పుకొచ్చారు. అంగన్‌వాడీ, ఆశాలకు గ్రాట్యూటీ అమలు చేస్తున్నామని అన్నారు. రూ. వెయ్యి కోట్లతో రోడ్ల మరమ్మతులు చేపట్టామని తెలిపారు. పల్లె పండుగ కింద గ్రామీణ ప్రాంతాల్లో రూ.4 వేల కోట్లు ఖర్చు చేశామని అన్నారు. సంక్షేమ పథకాలు పేదలందరికీ అందించడమే లక్ష్యంగా కలెక్టర్లు పనిచేయాలని మార్గనిర్దేశం చేశారు. సంక్షేమం, అభివృద్ధి సమతూకంగా జిల్లా కలెక్టర్లు పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రతి ఒక్కరికీ ఇంటిస్థలం లేదా ఇంటిని మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఉగాదికి 2.50 లక్షల మందికి సామూహిక గృహప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి ఇంటికీ జేజేఎం కింద తాగునీటి కుళాయి ఇస్తామని... ప్రతి ఇంటికి ఇంటర్నెట్ అందేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.సాలిడ్, లిక్విడ్ మేనేజ్‌మెంట్ ద్వారా గ్రామాలు పరిశుభ్రంగా ఉంచాలని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. నెట్ జీరో కాన్సెప్టుగా ఘన వ్యర్థాలను వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లకు తరలించాలని ఆదేశించారు. తడి వ్యర్థాలను కంపోస్టు తయారు చేసేందుకు మళ్లించాలని సూచించారు. 500 పాఠశాలల్లో నెట్ జీరో కాన్సెప్టులో కిచెన్ గార్డెన్, బయోడైవర్సిటీలో భాగస్వాములను చేయాలని సూచించారు. వీబీజీ రామ్ జీ కింద రూ.9773 కోట్లు ఏపీకి కేటాయించారని అన్నారు. ఇప్పుడు ఈ పథకం డిమాండ్ డ్రివెన్ కాదని... దీనికి అనుగుణంగా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెట్టుబడుల గురించి ఎలా ఆలోచిస్తున్నామో... పేదలకు అందించే సంక్షేమం గురించి... వారికి కల్పించే సాధికారత గురించి కూడా కలెక్టర్లు ఆలోచించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# 350 ఎలక్ట్రిక్ బస్సులకు గ్రీన్‌సిగ్నల్

తిరుపతి(శ్రీచక్ర) : కాలుష్య నివారణ చర్యల్లో భాగంగా జిల్లాకు 350ఎలక్ట్రిక్ బస్సులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించాయి. మంగళం 1, 2 డిపోలుగా విభజించి 50చొప్పున బస్సుల నిర్వహణ బాధ్యతలను వేర్వేరు ప్రైవేట్ సంస్థలకు అప్పగించనున్నారు. తొలివిడతగా నాలుగునెలల్లో 50 ఈకా ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. వీటికి పినాకిల్ ఈ-మొబిలిటీ సంస్థ ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది. తాజాగా మంగళం డిపోకే మరో 50బస్సులు కేటాయించడంతో ఆ డిపో పూర్తిగా గ్రీన్‌ఫీల్డ్‌గా మారనుంది. దాంతో బస్సుల కొనుగోలు, మౌలికసదుపాయాల ఏర్పాట్లకు నిధుల కేటాయింపుల్లో కేంద్రం 60శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40శాతం భరిస్తాయి.ఎబీబ.తీజూణఈ క్రమంలో మంగళం డిపో నిర్వహణ బాధ్యతల నుంచి ఆర్టీసీ పూర్తిగా విరమించుకున్నట్లే. కాగా మంగళం డిపోలో ఎలక్ట్రిక్ బస్సు రీచార్జింగ్ స్టేషన్ కోసం రూ.7.6కోట్లు కేటాయించినట్లు తెలుస్తోంది. ఎస్పీడీసీఎల్ సంస్థ అండర్‌కేబుల్, ట్రాన్స్‌ఫార్మర్ వంటి పనులను మొదలుపెట్టనుంది. అదే విధంగా ప్రాంగణంలో సివిల్‌వర్కు, చార్జింగ్‌మిషన్‌ల అమరిక వంటి మౌలిక వసతులకు రూ.6.3కోట్లు కేటాయించారు. పనుల టెండర్ ప్రక్రియ ఈ నెల్లోనే పూర్తికానుంది. రెండో విడతలో తిరుమల డిపోకు 100, శ్రీకాళహస్తి డిపోకు 100, పుత్తూరు డిపోకు 50 ఎలక్ట్రిక్ బస్సులు రానున్నాయి. దాంతో తిరుమలకు పూర్తిస్థాయిలో ఈవీ బస్సులే నడవనున్నాయి.



# భారత్‌లో ఇంధన కొరత లేదు..

## లోక్‌సభలో కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్




న్యూఢిల్లీ: (శ్రీచక్ర) ఇండియాలో ఇంధన కొరత లేదని, తగినన్ని క్రూడాయిల్ నిల్వలు ఉన్నాయని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి తెలిపారు. పెట్రోల్, డీజిల్, విమాన ఇంధన సరఫరాలో ఎలాంటి కొరత లేదని చెప్పారు. దేశీయ రిఫైనరీలు పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నాయని అన్నారు. ప్రజలు ఎలాంటి వదంతులు వ్యాప్తి చేయవద్దని కోరారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో దేశంలో ఎల్‌పీజీ లభ్యతపై ఆందోళన నెలకొనడంతో కేంద్ర మంత్రి లోక్‌సభలో మాట్లాడారు.'ఆధునిక ఇంధన చరిత్రలో ప్రపంచం ఇలాంటి క్లిష్ట సమయాన్ని మునుపెన్నడూ ఎదుర్కోలేదు. భారత్ తన ముడి చమురు అవసరాల కోసం సురక్షితమైన సరఫరాలను సమకూర్చుకుంది. హర్మూజ్ సంక్షోభంతో భారత్‌కు సంబంధం లేదు. హర్మూజ్ జలసంధి భారత్‌కు తెరిచారు. ప్రధానమంత్రి చర్చలతో పరిస్థితులు సర్దుకుంటున్నాయి' అని హర్దీప్ సింగ్ తెలిపారు. ఎలాంటి సంక్షోభం తలెత్తినా ఎదుర్కొనేందుకు కూడా కేంద్రం సిద్ధంగా ఉందని చెప్పారు.డొమెస్టిక్ సిలిండర్ల సరఫరాకు ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి వివరించారు. సిలిండర్ల సరఫరాలో ఆసుపత్రులు, విద్యాసంస్థలకు ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. సిలిండర్ బుకింగ్‌కు నగరాల్లో 25 రోజుల వ్యవధి, గ్రామాల్లో 45 రోజుల వ్యవధి అమలు చేస్తున్నట్టు చెప్పారు. ఎల్ఎన్‌జీ కార్గోలు దాదాపు ప్రతిరోజూ ప్రత్యామ్నాయ సరఫరా రూట్లలో ఇండియాకు వస్తున్నాయని తెలిపారు. ఒకవేళ ఘర్షణలు సుదీర్ఘకాలం కొనసాగినప్పటికీ తగినంత గ్యాస్ ఉత్పత్తి, సరఫరా ఏర్పాట్లు చేయగలిగే స్థితిలో ఇండియా ఉందని అన్నారు. గృహాలు, పరిశ్రమలకు అవసరమైన విద్యుత్ ఉత్పత్తికి ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు.రిఫైనరీలకు తగిన ఆదేశాలు ఇవ్వడం ద్వారా గత ఐదు రోజులుగా 28 శాతం ఎల్పీజీ ఉత్పత్తి పెరిగినట్టు హర్దీప్ సింగ్ పురి తెలిపారు. లక్షలాది భారతీయ కుటుంబాల వంటిళ్లలో ఎలాంటి కొరత లేకుండా చూసేందుకు మోదీ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని, డొమెస్టిక్ సప్లయ్‌కు పూర్తి భరోసా ఉందని చెప్పారు.

# గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 12(శ్రీచక్ర) : ఇరాన్, అమెరికా – ఇజ్రాయిల్ యుద్ధం నేపథ్యంలో గ్యాస్ కొరతతో భారతదేశం అల్లాడుతోందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ప్రస్తుత పరిస్థితికి మోదీ ప్రభుత్వమే కారణమని ఆయన విమర్శించారు. గురువారం లోక్‌సభలో దేశంలో వంట గ్యాస్ కొరతపై రాహుల్‌గాంధీ ప్రసంగించారు. పశ్చిమాసియాలో యుద్ధం జరుగుతుందన్నారు. అమెరికా – ఇజ్రాయిల్, ఇరాన్ యుద్ధంలో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రపంచ దేశాలకు 20 శాతం చమురు హార్మూజ్ జల సంధి నుంచి వస్తుందని వివరించారు. ప్రస్తుతం ఆ జల సంధిని మూసివేశారని పేర్కొన్నారు.గ్యాస్ కొరత కారణంగా దేశవ్యాప్తంగా రెస్టారెంట్లు మూతపడ్డాయని చెప్పారు. ఎల్పీజీ గ్యాస్ కొరత నేపథ్యంలో ప్రజలు భయాందోళనలో ఉన్నారన్నారు. దేశానికి పునాది ఇంధన భద్రత అని అభివర్ణించారు. భారత్ వ్యవహారాలను అమెరికా శాసిస్తోందని మండిపడ్డారు. రష్యా ఆయిల్‌ను కొనడానికి ఎవరి అనుమతి కావాలి? అంటూ ప్రభుత్వాన్ని ఆయన సూటిగా ప్రశ్నించారు. యూఎస్ అనుమతి లేకుంటే ముడి చమురు కొనుగోలు చేయ్యారా? అంటూ వ్యంగ్యంగా కేంద్రాన్ని నిలదీశారు.భారత్ వంటి పెద్ద దేశానికి మరో దేశం అనుమతి అవసరమా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. తన ప్రశ్నకు సమాధానం ఎప్‌స్టీన్ ఫైల్స్ రూపంలో దొరికిందన్నారు. ఎప్‌స్టీన్‌తో పరిచయం ఉందని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చెప్పారని ఈ సందర్భంగా ఎంపీ రాహుల్ గాంధీ గుర్తు చేశారు. పెట్రోలియం మంత్రికి ఎప్‌స్టీన్‌తో సంబంధాలున్నాయని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు చేసిన వెంటనే రాహుల్ మైక్‌ను స్పీకర్ ఓం బిర్లా కట్ చేశారు. అంతలో సభలోని హర్దీప్ సింగ్ స్పందిస్తూ.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. హర్దీప్‌సింగ్ ప్రసంగాన్ని విపక్షాలు అడ్డుకున్నాయి. అంతే కాకుండా ఎప్‌స్టీన్ అంటూ సభలో విపక్ష పార్టీల సభ్యులు బిగ్గరగా నినాదాలు చేశారు. అనంతరం సభను వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ఓం బిర్లా ప్రకటించారు.



# గుడ్ న్యూస్.. ఏపీకి మరో పరిశ్రమ..

## శంకుస్థాపన చేసిన లోకేశ్



నెల్లూరు, మార్చి12(శ్రీచక్ర) : సాగర్ డిఫెన్స్ ఇంజినీరింగ్ పరిశ్రమ ఏపీకి వస్తున్నందుకు ఆనందంగా ఉందని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ పరిశ్రమ వల్ల స్థానిక మత్స్యకారుల జీవితాల్లో మార్పులు వస్తాయన్నారు. నెల్లూరు జిల్లాలోని జువ్వలదిన్నెలో సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్ పరిశ్రమకు లోకేశ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. ఈ పరిశ్రమ వల్ల 25 వేల మత్స్యకార కుటుంబాలకు లబ్ధి చేకూరుతుందన్నారు. మత్స్యకారుల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు. రాష్ట్రానికి సుదీర్ఘ సముద్ర తీరం ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని గుర్తు చేశారు.ఒక వైపు రక్షణ శాఖకు సంబంధించినవి తయారు చేస్తూ.. మరో వైపు మత్స్యకారులకు ఈ సంస్థ సహకారం అందిస్తుందని చెప్పారు. స్వల్ప ఖర్చుతో కూడిన శ్రమతో అధిక ఆదాయం పొందేలా ఈ పరిశ్రమ పని చేస్తుందన్నారు. మత్స్యకారులు చాలా క్రమశిక్షణతో ఉంటారని వివరించారు. గతంలో తాను చేపట్టిన యువగళం పాదయాత్ర సమయంలో ఈ గ్రామ ప్రజలు రహదారులను అలంకరించి స్వాగతం పలికారని.. ఇది తన జీవితంలో మరిచిపోలేనని ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ పేర్కొన్నారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజన్ సర్కారు ఉందన్నారు. నమో.. హైదరాబాద్ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించారని వివరించారు. అందుకే పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారని చెప్పారు.



# సంపాదకీయం

## ఏళ్ల నరకయాతనకు సుప్రీం విముక్తి

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. కారుణ్య మరణాలు ఇటీవల పెరుగుతున్నాయి. కారణం ఏదైనా కారుణ్య మరణం కోసం కోర్టును ఆశ్రయిస్తున్నారు. విచారణ తర్వాత చాలా వరకు తిరస్కరణకు గురవుతున్నాయి. అయితే కొన్నింటిని మాత్రం కోర్టు కూడా అంగీకరిస్తోంది తాజాగా 13 ఏళ్లుగా కోమాలో ఉన్న 32 ఏళ్ల హరీశ్ రాణాకు సుప్రీంకోర్టు కారుణ్య మరణం అనుమతించడం భారత న్యాయ చరిత్రలో చారిత్రాత్మక సంఘటనగా నమోదైంది. అతడికి ప్రాణాధార చికిత్స వ్యవస్థలను తొలగించడానికి సుప్రీం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం దేశంలో ఈ విధానానికి మొదటి సారి ఇచ్చిన అనుమతి.ఓ మనిషి కారుణ్య మరణానికి అనుమతినిచ్చింది. 12 సంవత్సరాలకు పైగా కోమాలో ఉన్న 31 ఏళ్ల వ్యక్తికి సుప్రీంకోర్టు బుధవారం పాసివ్ యుథనేషియా మంజూరు చేసింది. అతని కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించాలిన సుప్రీంకోర్టు ఆదేశించింది. పాసివ్ యుథనేషియా అనేది ఒక రోగిని ఉద్దేశపూర్వకంగా ప్రాణాలతో ఉంచడానికి అవసరమైన లైఫ్ సపోర్ట్. ఇతర చికిత్సను నిలిపివేయడం ద్వారా చనిపోవడానికి అనుమతించే ప్రక్రియ.ఘజియాబాద్‌కు చెందిన 31 ఏళ్ల హరీష్ రాణాకు దేశ అత్యున్నత న్యాయస్థానం నిష్క్రియాత్మక కారుణ్య మరణాన్ని మంజూరు చేసింది. తన కొడుకు మరణాన్ని కోరుతూ తండ్రి సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకున్నాడు. న్యాయమూర్తులు జెబి పార్దివాలా, కెవి విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం ఈ తీర్పును వెలువరించింది.అనాయాస మరణం కోరుతూ దాఖలైన పిటిషన్‌పై తీర్పు వెలువరిస్తూ, జస్టిస్ జె.బి. పార్దివాలా నేతృత్వంలోని ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. “దేవుడు మనిషిని జీవితాన్ని అంగీకరిస్తున్నాడా లేదా అని అడగడు, జీవితాన్ని అతనే తీసుకోవాలి.” అని పేర్కొన్నారు. గత 12 సంవత్సరాలుగా మంచం పట్టిన 31 ఏళ్ల హరీష్ రాణాకు ఇప్పుడు కారుణ్య మరణం మంజూరు కానుంది. గౌరవప్రదమైన మరణ హక్కును గుర్తిస్తూ 2018 కామన్ కాజ్ నిర్ణయం తర్వాత కారుణ్య మరణం అనేది మొదటి న్యాయపరమైన నిర్ణయం. తన తీర్పును వెలువరించే ముందు, హరీష్ కోలుకునే అవకాశం లేదని తేల్చిన రెండు కోర్టు నియమించిన వైద్య బోర్డుల నివేదికలను ధర్మాసనం పరిశీలించింది.ఘజియాబాద్‌లోని రాజ్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివసించే హరీష్ తల్లిదండ్రులు దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం, అతను 12 సంవత్సరాలుగా మంచానికే పరిమితమయ్యాడు. అతనికి ద్రవ ఆహారం మాత్రమే ఇస్తున్నారు. 2013లో తన ఇంటి నాల్గవ అంతస్తు నుంచి పడిపోవడంతో హరీష్ రాణా తలకు తీవ్ర గాయాలయ్యాయి. దశాబ్ద కాలంగా కోమాలో ఉన్నాడు. వైద్య చికిత్సను ఉపసంహరించుకునేలా హరీష్‌ను పాలియేటివ్ కేర్‌లో చేర్చాలని ధర్మాసనం ఎయిమ్స్ ను ఆదేశించింది. అతని గౌరవాన్ని కాపాడుకోవడానికి ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ ఉపసంహరణ చేయాలని సుప్రీంకోర్టు పేర్కొంది.తీర్పు వెలువరించే ముందు హరీష్ రాణా తల్లిదండ్రులను కలవాలని సుప్రీంకోర్టు కోరిక వ్యక్తం చేసింది. ఢిల్లీకి చెందిన ఎయిమ్స్‌కు చెందిన సెకండరీ మెడికల్ బోర్డ్ ఆఫ్ డాక్టర్లు దాఖలు చేసిన హరీష్ రాణా మెడికల్ రిపోర్టుతో కూడిన నివేదికను చూసి, అది విచారకరమైన నివేదిక అని పేర్కొంది. రోగి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, ప్రాథమిక వైద్య బోర్డు అతను కోలుకునే అవకాశం చాలా తక్కువ అని తేల్చి చెప్పింది. డిసెంబర్ 11న, ప్రాథమిక వైద్య బోర్డు నివేదిక ఆ వ్యక్తి పరిస్థితి చాలా విషమంగా ఉందని సూచించిందని సుప్రీంకోర్టు పేర్కొంది. 2023లో సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం, రోగికి కృత్రిమ లైఫ్ సపోర్ట్‌ను తొలగించడంపై నిపుణుల అభిప్రాయాన్ని పొందడానికి ప్రాథమిక, ద్వితీయ మెడికల్ బోర్డును ఏర్పాటు చేయడం తప్పనిసరి అయ్యింది. అరుణాకు కారుణ్య మరణం అనుమతించాలని జర్నలిస్ట్ పింకీ విరాణి సుప్రీంకోర్టులో 2011లో పిటిషన్ దాఖలు చేసింది. కోర్టు చికిత్సను నిలిపివేసి సహజ మరణం (పాసివ్ యూతనేషియా) అనుమతించాలని నిర్ణయించింది, కానీ బాధితుడి తల్లిదండ్రులు, భాగస్వామి లేదా సన్నిహితుల అనుమతి తప్పనిసరిగా నిర్దేశించింది. ‘నెక్సట్ ఫ్రెండ్‘గా పింకీని నిరాకరించి, ఆసుపత్రి సిబ్బందిని సూరిగా నియమించింది, వారు చికిత్స నిలిపివేయడానికి ఒప్పుకోకపోవడంతో పిటిషన్ తిరస్కరించబడింది. నాలుగు దశాబ్దాలుగా జీవచ్ఛవం వల్ల ఉన్న అరుణా 2015లో న్యుమోనియాతో మరణించిందిఅరుణా కేసు ఆధారంగా 2018లో సుప్రీంకోర్టు ‘గౌరవప్రద మరణం‘ను ప్రాథమిక హక్కుగా గుర్తించి పాసివ్ యూతనేషియాను అధికారికంగా చట్టబద్ధం చేసింది. హరీశ్ రాణా (ఇంజినీరింగ్ విద్యార్థి) 2013లో చండీగఢ్ యూనివర్సిటీ హాస్టల్ నాలో అంతస్తు బాల్కనీ నుంచి పడిపోయి తలకు తీవ్ర గాయం కారణంగా 13 ఏళ్లు కోమాలో ఉన్నాడు. తల్లిదండ్రులు సుప్రీంకోర్టుకు అనేక సంవత్సరాలు పిటిషన్ చేసిన తరువాత, వైద్య నివేదికల ఆధారంగా మార్చి 2026లో చికిత్స తొలగించడానికి అనుమతించింది, ఇది అరుణా మార్గదర్శకాల ప్రకారం మొదటి సారిగా ఇచ్చిన తీర్పుప్రస్తుత కేసులో చికిత్స నిలిపివేత ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు ధర్మాసనం తన నిర్ణయంలో పేర్కొంది. ప్రాథమిక , ద్వితీయ బోర్డులు నిలిపివేతను నిర్ధారించిన పేర్కొంది. రోగులకు చికిత్స నిలిపివేత ప్రక్రియ మానవీయంగా ఉండాలి, దీనికి ఒక క్రమబద్ధత అవసరమని సుప్రీంకోర్టు తెలిపింది.

## దివ్యాంగులు, వయోవృద్ధుల నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందనఎమ్మెల్యే ఆదిమూలం







వరదయ్యపాలెం మార్చ్ 12(శ్రీ చక్ర) పిచ్చాటూరు, కెవిబి పురం లలో హాజరైన ఎమ్మెల్యే ఆదిమూలంఎమ్మెల్యే చొరవతో జూనియర్ కళాశాలకు ప్రహరీ నిర్మాణంగురువారం నియోజకవర్గంలో దివ్యాంగులు, వయోవృద్ధులకు జీవన పరికరాలు పంపిణీ కొరకు ఏర్పాటు చేసిన నిర్ధారణ శిబిరాలకు విశేష స్పందన లభించింది. వందలాదిగా వృద్ధులు, దివ్యాంగులు హాజరై నిర్ధారణ పరీక్షలు చేసుకొని రశీదులు పొందారు.పిచ్చాటూరు మండలం కీలపూడి ఎంపీపీ పాఠశాలలో, కేవిబి పురం జడ్పీ హైస్కూల్ లలో జరిగిన ఈ నిర్ధారణ శిబిరం లో గౌరవ ఎమ్మెల్యే శ్రీ కోనేటి ఆదిమూలం పాల్గొని ప్రసంగించారు.ఈ శిబిరానికి హాజరైన వృద్ధులు, దివ్యాంగులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాలని అక్కడే ఉన్న ఎంపీడీఓ లకు ఎమ్మెల్యే ఆదిమూలం సూచించారు.కాస్త ఆలస్యమైన నిర్ధారణ శిబిరానికి హాజరైన ప్రతి ఒక్కరికీ పరీక్షలు నిర్వహించి, వారికి రసీదు ఇచ్చి పంపాలని అక్కడే ఉన్న వైద్య బృందానికి సూచించారు.అనంతరం నిర్ధారణ పరీక్షలు పూర్తి చేసుకున్న వారికి ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా రసీదులు పంపిణీ చేశారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ త్వరలో ప్రభుత్వం పరికరాలు పంపిణీ చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.చివరగా కెవిబి పురం జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు ఎమ్మెల్యే ఆదిమూలం చేతుల మీదుగా స్కాలర్షిప్ పత్రాలను అందజేశారు. జూనియర్ కళాశాల ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే భూమిపూజపిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు రూ.25 లక్షల తో ప్రహరీ నిర్మాణానికి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతుల మీదుగా గురువారం భూమి పూజ చేశారు. ఉదయం10 గంటలకు ఎమ్మెల్యే పిచ్చాటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్దకు చేరుకొని భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ జూనియర్ కళాశాల జాతీయ రహదారికి, అరణియార్ జలాశయానికి మధ్యలో ప్రమాదకర ప్రాంతంలో ఉందన్నారు.30 ఏళ్ళ క్రితం ఈ కళాశాలను ప్రస్తుత ముఖ్యమంత్రి గా ఉన్న నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కళాశాలకు అదనపు గదులు, ప్రహరీ నిర్మాణం కోసం పలుమార్లు జిల్లా కలెక్టర్ తో పాటు ఏపీ అసెంబ్లీలో కూడా ప్రస్తావించిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు.ఇందుకు స్పందించిన ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ జడ్పీ సీఈవో ద్వారా 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.25 లక్షలతో ప్రహరీ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. ఈ పనులకు సంబంధించి టెండర్లు ప్రక్రియ పూర్తి కావడంతో నేడు భూమి పూజ జరుగుతుండడం సంతోషంగా ఉందని ఎమ్మెల్యే అన్నారు.కాంట్రాక్టర్ వెంటనే పనులు ప్రారంభించి నెలరోజుల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవం నిర్వహించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయం చేరుకున్న మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం























రేణిగుంట,ఫిబ్రవరి 12(శ్రీచక్ర) : నెల్లూరు జిల్లా పర్యటన నిమిత్తం నేటి గురువారం రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్న రాష్ట్ర విద్యాశాఖ,ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ మరియు ఆర్టిజీ శాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ కి ఘన స్వాగతం లభించింది. జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు,చంద్రగిరి, సూళ్లూరుపేట, శ్రీకాళహస్తి, గూడూరు ఎమ్మెల్యే లు పులివర్తి నాని, నెలవెల విజయశ్రీ, బొజ్జల సుధీర్ రెడ్డి, పాశం సునీల్ కుమార్, ఎం ఎల్ సి బల్లి కళ్యాణ చక్రవర్తి, తుడా చైర్మన్ సి దివాకర్ రెడ్డి, టీటీడీ బోర్డు సభ్యులు వనబాక లక్ష్మి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ చైర్మన్ సుగుణమ్మ,యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, డిప్యూటీ మేయర్ ఆర్సి మునికృష్ణ, కార్పొరేట్లు,నరసింహచారి నరేంద్ర, శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి కెవిఎన్ కుమార్, తదితర అధికారులు ప్రజాప్రతినిధులు మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.




## జిల్లాలో గృహ అవసరాల గ్యాస్ సరఫరాకు సంబంధించి ఎలాంటి వదంతులు నమ్మవద్దు.

### జిల్లాలో గ్యాస్ నిల్వలు తగినంతగా నిల్వ ఉన్నాయి: జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు




తిరుపతి,మార్చి 12(శ్రీచక్ర) : ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరత విషయంలో ఎలాంటి వదంతులు నమ్మవద్దని జిల్లాలో తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు తెలిపారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు జిల్లాలోని గ్యాస్ ఏజెన్సీల తో గ్యాస్ నిల్వల పై జాయింట్ కలెక్టర్ ఆర్ గోవిందరావు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఇరాన్ ఇజ్రాయిల్ యుద్ధ ప్రభావం వలన గృహ అవసరాలకు సంబంధించిన గ్యాస్ నిల్వలు కొరతకు ఎలాంటి వదంతులు నమ్మవద్దని తగినంతగా గ్యాస్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. జిల్లాలో గ్యాస్ సరఫరా సజావుగా అందరికీ చేయడం జరుగుతుందని అన్నారు. గృహ అవసరాలకు గ్యాస్ సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా చూడాలని గ్యాస్ ఏజెన్సీల యాజమాన్యాలను ఆదేశించారు. గృహ అవసరాల తో పాటు వసతి గృహాలకు తగినంత గ్యాస్ సరఫరా ఉండేలా చూడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శేషాచలంరాజు,డిప్యూటీతాసిల్దారులు పాల్గొన్నారు.

## గురుదక్షిణామూర్తి కి ప్రత్యేక పూజలు



శ్రీకాళహస్తి, మార్చి 12(శ్రీచక్ర): గురువారం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో గల శ్రీ గురు దక్షిణావమూర్తి స్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకం, హారతులు, ధూవ దీప నైవేద్య ములను ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీ కరుణాకర్ గురుకుల్ ఆధ్వర్యం లో నిర్వహించారు .కార్యక్రమం లో భక్తులు పుర ప్రజలు పాల్గొన్నారు.

## కోలంక సొసైటీ నూతన భవన నిర్మాణానికి మహాజన సభ ఆమోదం



కాజులూరు, మార్చి 12( శ్రీచక్ర)కోలంక ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నూతన భవన నిర్మాణానికి మహాసభ ఆమోదం తెలిపింది.ఈమేరకు గురువారం కోలంక సొసైటీ వద్ద జరిగిన మహాజన సభకిసొసైటీ అధ్యక్షులు బొండా వెంకట నరసింహ నాయుడు అధ్యక్షతన జరిగింది .సభలో 2026-2027వార్షిక బడ్జెట్ఆమోదంతోపాటు,నూతన బిల్డింగ్ ఆమోదం, సభ్యుల పాత బాకీలువసూలుచేయడంకోసంచర్చలు జరిపారు. అలాగే కొత్త అప్పులు ఇవ్వడానికి తీర్మానం చేసారుఈ కార్యక్రమం లో సొసైటీ పర్సన్ గుబ్బల కృష్ణ మూర్తి, సొసైటీ పర్సన్ మేడిశెట్టి వెంకటేశ్వర్లు, కాజులూరు మండల జనసేన అధ్యక్షులు బొండా వెంకన్న, కోటిపల్లి డి.సి దాట్ల విజయగోపాల్ రాజు, మాజీ సొసైటీ అధ్యక్షులు భూపతిరాజు,ఏజివిఎస్ ఎస్ రాజు, సొసైటీ సి.ఈ.ఓ. బొండా రామన్న,సొసైటీ స్టాఫ్, గ్రామ రైతులు ఈతా మోహన రావు , దూడల రామగంగా రావు, మేడిశెట్టి శంకర కృష్ణ, కోలంక, పెద్దలంక,నామవానిపాలెం ,రైతులు, సభ్యులు, గ్రామ పెద్దలు,కూటమి నాయకులు పాల్గొంటున్నారు.

## శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి పుష్పయాగానికి మార్చి 14న అంకురార్పణ

### మార్చి 15న పుష్పయాగ మహోత్సవం

తిరుపతి, 2026 మార్చి 12 శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పుష్పయాగానికి మార్చి 14వ తేదీ సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహిస్తారు.మార్చి 15న పుష్పయాగం సందర్భంగా ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పసుపు, చందనం, కొబ్బరినీళ్లతో అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం జరుగనుంది. ఇందులో తులసి, చామంతి, గన్నేరు, మొగలి, మల్లె, జాజి సంపంగి, రోజా, కలువలు వంటి పలురకాల పుష్పాలతో స్వామివారికి అభిషేకం చేస్తారు. అనంతరం సాయంత్రం 5.30 నుండి 6.30 గంటల వరకు తిరుచ్చిపై స్వామి, అమ్మవార్లు ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను అనుగ్రహించనున్నారు. తెలియక ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పుష్పయాగం నిర్వహిస్తారు. ఈ యాగం నిర్వహణ వల్ల సమస్తదోషాలు తొలగిపోతాయని విశ్వాసం. మార్చి 14వ తేదీ నుండి శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయం వద్ద భక్తులకు టికెట్లు అందుబాటులో ఉంటాయి.

## వైఎస్సీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



కల్లూరు, మార్చి 12 (శ్రీచక్ర): పాణ్యం నియోజకవర్గం" నందు పండుగల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాణ్యం నియోజకవర్గం కల్లూరు అర్బన్ 29వ వార్డులో దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి విగ్రహం దగ్గర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా 29వ వార్డు కార్పొరేటర్ సుదర్శన్ రెడ్డి మరియు కర్నూలు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాటసాని రామభూపాల్ రెడ్డి హాజరై పార్టీ జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసి,అన్నదాన కార్యక్రమం ప్రారంభించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 14 వార్డుల కార్పొరేటర్లు, నాయకులు మండల నాయకులు కార్యకర్తలు,పార్టీ లో వివిధ హోదాలలో ఉన్నవారు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు రిలయన్స్ బేవరేజెస్ క్యాంప - కోల కంపెనీను సందర్శించిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి



ఓర్వకల్, మార్చి 12 (శ్రీచక్ర): పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం బ్రాహ్మణపల్లె, తిప్పాయపల్లె మరియు శకునాల గ్రామాల పరిధిలో ఉన్న రిలయన్స్ - బేవరేజెస్ (క్యాంప)- కోల కంపెనీను గురువారం సందర్శించిన కాటసాని రామభూపాల్ రెడ్డి కంపెనీ వారితో మాట్లాడుతూ స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశం కల్పించాలి. పరిశ్రమల ద్వారా ప్రాంతీయ యువతకు ఉపాధి లభించేలా చర్యలు తీసుకోవాలని, స్థానికులకు ప్రాధాన్యత ఇవ్వాలని కంపెనీ అధికారులకు సూచించారు. అలాగే కంపెనీ అభివృద్ధి కార్యక్రమాలు, స్థానిక ప్రజలకు కలిగే ప్రయోజనాల గురించి కంపెనీ వారితో చర్చించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఓర్వకల్లు మండల మరియు గ్రామ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మనవత్వాన్ని చాటుకున్న డాక్టర్. శంకర్ శర్మ



కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): కర్నూలు మర్ధార్ నగర్ లోని అమ్మ వృద్దుల శరణాలయానికి ప్రముఖ గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు శంకర్ శర్మ ఫ్యాన్లను గురువారం విరాళంగా ఇచ్చారు. వేసవిలో ఎండతీవ్రత ఎక్కువగా ఉన్నందున వృద్దులు ఇబ్బందులు పడకూడదని తనవంతు సహాయం చేసినట్లు డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. తల్లిదండ్రులను పిల్లలు బాగా చూసుకోవాలని ఆయన కోరారు. వృద్ధాశ్రమాల్లో తల్లిదండ్రులను వదలడం సరికాదన్నారు. వృద్దులకు సేవ చేస్తున్న నిర్వాహకులను డాక్టర్. శంకర్ శర్మ అభినందించారు. భవిష్యత్తులో అమ్మ వృద్దుల శరణాలయానికి తన వంతు సహాయం అందిస్తానని తెలిపారు.

# నగర ప్రగతికి పాటు పడ్డాం

**ఐదేళ్లలో అనేక మార్పులను తీసుకొచ్చాం**

**పౌరులుగా అభివృద్ధికి సహకారం కొనసాగిస్తాం**

**ముగిసిన పాలకవర్గ తుది సర్వసభ్య సమావేశం**









కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): నగర ప్రగతికి గడిచిన ఐదేళ్లుగా ఎంతగానో పాటు పడ్డామని, మున్ముందు సైతం నగరాభివృద్ధికి పౌరులుగా తమ వంతు సహకారం కొనసాగిస్తామని మేయర్ బి.వై. రామయ్య, కార్పొరేటర్లు ఉద్ఘాటించారు. గురువారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో మేయర్ అధ్యక్షతన తుది సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చివరి సమావేశం కావడంతో మేయర్, డిప్యూటీ మేయర్లు, స్టాండింగ్ కమిటీ సభ్యులు, కార్పొరేటర్లకు అలాగే ప్రస్తుత పాలకవర్గం సభ్యులు ఎన్నికై అనారోగ్య కారణాలతో మృతి చెందిన గిప్సన్, అనివార్య కారణాలతో పదవి కోల్పోయిన కాశిరెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి కుటుంబ సభ్యులకు జ్ఞాపిక, బ్యాగును కమిషనర్ పి.విశ్వనాథ్ అందించారు. అలాగే పాలకవర్గ సభ్యులు, అధికారులు, పాత్రికేయులు విందు భోజనం ఆరగించారు.తొలుత 2026-27వ సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదించారు. అనంతరం 72 అజెండా తీర్మానాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. వీధీ దీపాలు, ఆక్రమణలు, వెండర్ జోన్లు, ట్రేడ్ లైసెన్స్ వంటి అంశాలపై చర్చించారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు సిద్దారెడ్డి రేణుక, నాయకల్లు అరుణ, అదనపు కమిషనర్ ఆర్జివి కృష్ణ, డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, కార్యదర్శి నాగరాజు, మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి నాగ ప్రసాద్ బాబు, ఇంచార్జీ సిటి ప్లానర్, ఆర్ఓ జునైద్, వివిధ శాఖాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైకాపా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





ఎమ్మిగనూరు, మార్చ్, 12( శ్రీ చక్ర): ప్రజా సంక్షేమమే వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక,కర్నూలు: వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ 16వ వార్షిక ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కర్నూలులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక, వైయస్ఆర్ సీపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్వీ మోహన్ రెడ్డి, రాష్ట్ర మహిళా విభాగ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్వీ.విజయ మనోహరి జిల్లా పార్టీ కార్యాలయంలో ఎస్వీ కాంప్లెక్స్ దగ్గర పార్టీ జెండాను ఎగరవేశారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్ విగ్రహం ముందు కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త బుట్టా రేణుక మాట్లాడుతూ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనేది కేవలం ఒక రాజకీయ పార్టీ మాత్రమే కాదు, ఇది ప్రజల ఆశలు, ఆకాంక్షలు, సామాజిక న్యాయం, సంక్షేమం అనే మహోన్నత లక్ష్యాలతో ఏర్పడిన ప్రజా ఉద్యమమని తెలిపారు. మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి సంక్షేమ పరిపాలనకు ప్రేరణగా వైయస్.జగన్ 2011లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని స్థాపించి ప్రజల కోసం నిరంతరం పోరాటం సాగించారని అన్నారు.బిప్రజల మధ్య పాదయాత్ర చేస్తూ వారి సమస్యలను తెలుసుకుని అంచెలంచెలుగా పార్టీని బలోపేతం చేసి ప్రజల విశ్వాసాన్ని సంపాదించారని, అదే విశ్వాసంతో 2019లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించి రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. జగన్ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పారదర్శక పరిపాలనతో పాటు సంక్షేమం ?ళి10:51 జూఎ, 12/3/2026రి +91 97038 60909: ఈ వ్యవస్థల ద్వారా గ్రామీణ స్థాయిలో పరిపాలనను మరింత సమర్థవంతంగా మార్చారని చెప్పారు.అరచేత్తో సూర్యుడిని ఆపడం ఎంత అసాధ్యమో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభంజనాన్ని ఆపడం కూడా అంతే అసాధ్యమని అన్నారు. ప్రజల విశ్వాసం, కార్యకర్తల అంకితభావం పార్టీ బలమని, 2029లో మళ్లీ జగన్ నాయకత్వంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి కార్యకర్త ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ డా. మధుసూదన్, నగర మేయర్ బీవై రామయ్య,పార్టీ జిల్లా నాయకులు, నగర కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణంగా వై ఎస్ ఆర్ సిపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ప్రత్యేక సంకల్పంతో ప్రారంభం



వరదయ్యపాలెం మార్చ్ 12(శ్రీ చక్ర)తిరుపతి జిల్లా వరదయ్యపాలెం మండలంలో మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ముందుగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు తిలక్ బాబు, ఓడూరు ఉజ్వల రెడ్డి, నానిరెడ్డి ,శివ యాదవ్, పెద్దిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి బందెల సురేష్, వినోద్ కుమార్ యాదవ్ శోభన్ అబ్దుల్,దీప నరెంద్ర, లోకేష్, మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



## 19న తితిదే ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం



కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): శ్రీ పరాభవ నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కర్నూలు నగరం, రెవెన్యూ కాలనీలోని శ్రీ భరతమాత మందిరం నందు ఈ నెల 19వ తేదీ సాయంత్రం 5-30 గంటలకు బ్రహ్మశ్రీ నంద్యాల హరినాధ శర్మచే ఉగాది పంచాంగ పఠనం, మల్లెల పెద్ద పుల్లారెడ్డి బృందంచే శ్రీ విష్ణు సహస్రనామ, లలితా సహస్రనామ పారాయణం, భజన కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తెలిపారు. గురువారం ఇందుకు సంబంధించిన బ్యానరును భరతమాత మందిరం సమూహదేవస్థానం కమిటీ ఆలయ కమిటీ అధ్యక్షులు సందడి మహేశ్వర్, ఉపాధ్యక్షులు ఎస్.వి.నారాయణరెడ్డి, కె. వసుంధరమ్మ, సహకార్యదర్శి ఎన్.చంద్రారెడ్డి, భరతమాత భక్తమండలి వై.లావణ్య, తులశమ్మ, కె.వేదవతి, టి.పద్మావతి, ఎస్.శకుంతలమ్మ, లీలావతి తదితరులతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొని భారతీయ కాలమాన, జ్యోతిష్యాస్త్రంపై అవగాహన కలిగించుకోగలరని విజ్ఞప్తి చేశారు.

## ముగ్గురు హోంగార్డులకు కాంట్రిబ్యూషన్ మరియు వెల్ఫేర్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీ కృష్ణమోహన్




కర్నూలు, మార్చి 12 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ , వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని ఎఆర్ అడిషనల్ ఎస్పీ కార్యాలయంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్ బాధిత హోంగార్డులకు గురువారం అందజేశారు. హోం గార్డ్స్ కాంట్రిబ్యూషన్ మరియు వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన మొత్తం రూ. 4,04,999/- విలువైన చెక్కులను ముగ్గురు హోంగార్డ్ లకు అందజేశారు. ఆదోని యూనిట్ కు చెందిన హోంగార్డు సయ్యద్ హజరత్ మున్నా పదవీ విరమణ పొందిన సంధర్బంగా రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. కర్నూలు యూనిట్ కు చెందిన మహిళా హోంగార్డు రాఘవేంద్రమ్మ మృతి చెందిన సంధర్బంగా ఈమె కుమార్తె మౌనికకు రూ. 2 లక్షల చెక్కును అందజేశారు. పత్తి కొండ యూనిట్ కు చెందిన హోంగార్డు అయూబ్ కు మెడికల్ గ్రాంట్ క్రింద 4,999 రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డు డీ.ఎ.స్పీ. కె.వి.వి.స్.వి. ప్రసాద్ , జూనియర్ అసిస్టెంట్ శ్రీమతి కె. మాధవి రాణి , ఏ.ఆర్.ఎస్.ఐ లు కాంత రెడ్డి, ఎం.మహేశ్వరయ్య , పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

## రాయల్ స్కూల్‌లో ఈద్ కిట్ల పంపిణీ

**రంజాన్ సందర్భంగా 500 మంది నిరుపేదలకు సహాయం**

నంద్యాల, మార్చి 12 (శ్రీచక్ర): నబి నగర్ లోని రాయల్ పబ్లిక్ స్కూల్ నందు ఘనంగా ఈద్ కిట్ల పంపిణీ నంద్యాల పట్టణం నడిగడ్డ లోని రాయల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ అధ్యక్షులు వి ఖాజా హుస్సేన్, పాఠశాల డైరెక్టర్ డాక్టర్ యాకుబ్, కరస్పాండెంట్ ఇషాక్ వలి ఆధ్వర్యంలో ఈద్ గురువారం కిట్ల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జమాతుల్ ఉలుమా వల్ అయిమ్మ ఫౌండేషన్ ట్రస్ట్ అధ్యక్షులు అబ్దుల్ హాది హాజరత్, నవభారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ పాల్గొనడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ యాకూబ్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా మెరుగుపడినటువంటి వారందరూ వారు సంపాదనలో 2.5%జకాత్ రూపంలో తీసి నిరుపేదలకు తోడ్పాటు అందించుట అల్లా యొక్క ఆదేశం మేరకు మేము కూడా రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ తరపునుంచి దాదాపుగా 14 ఏళ్ల నుంచి రంజాన్ తోఫా అందించే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. ఈరోజు మన రాయల్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో 50 మందితో మొదలుపెట్టి ఈరోజు దాదాపు 500 మంది పేదలకు నిరుపేదలకి మరియు అవసరార్థులకు రంజాన్ పండుగ సంతోషంగా జరుపుకోవాలని రంజాన్ తోఫ ఇవ్వడం జరుగుతుంది. ఈ రంజాన్ తోఫాలో దాదాపుగా 13 రకాల వస్తువులను ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథి అయినటువంటి హజ్రత్ అబ్దుల్ హాది మాట్లాడుతూ డాక్టర్ యాకుబ్ మరియు ఇషాక్ వలి దాదాపుగా 16 సంవత్సరాల నుండి ఈ యొక్క రంజాన్ తోఫా పేద ప్రజలకు ఇచ్చి వారు కూడా అందరితో సమానంగా రంజాన్ పండుగ చేసుకోవాలని ఉద్దేశంతో ఈ కిట్లని ఇవ్వడం జరుగుతుందని చెప్పడం జరిగింది. నవ భారత్ పాఠశాల కరస్పాండెంట్ ఎస్ఎండి హుస్సేన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఆదాయంలో నుంచి రెండున్నర పర్సెంట్ జకాత్ రూపంలో తీసి పేద ప్రజలకు పంచినట్లయితే వారు కూడా సంతోషంగా ఈ యొక్క ఈ రంజాన్ పండుగ నిర్వహించుకుంటారని ఈ విధంగా చేయడం ద్వారా అల్లా యొక్కకృపా వల్ల మనం ఇతరులకు ఉపయోగపడినట్టు అవుతుందని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాహేరా హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ సొసైటీ మెంబర్ వి యూసుఫ్ షరీఫ్ మౌలానా సాయి వాణి స్కూల్ కరస్పాండెంట్ హుస్సేన్ బాషా మరియు రాయల్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## బాలికల కు వరం హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి



మార్కాపురం మార్చి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం. హెచ్ పీ వీ వ్యాక్సినేషన్ బాలికలకు వరమని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పట్టణంలోని కోర్టు సెంటర్ లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో గురు వారం జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే హెచ్ పీ వీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాలు నిండిన బాలికలకు గర్భాశయ క్యాన్సర్ రాకుండా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ పథకం అద్భుతమన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు మాట్లాడుతూ భవిష్యత్తులో బాలికలు ఆరోగ్యంగా ఉండేందుకుఇటువంటి టీకాలు అత్యవసరమన్నారు. ప్రతిరోజు ఈ టీకా అందుబాటులో ఉంటుందని ఆరోగ్య కేంద్రానికి వచ్చి బాలికలు వ్యాక్సినేషన్ చేయించుకోవాలని తెలిపారు. అవసరాన్ని బట్టి ఆదివారాలు, సెలవు.దినాల్లోన.వేయించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వాణిశ్రీ, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి సృజన, సి హెచ్ ఓ నాగేందర్ రెడ్డి, ఇతర ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## మెంతా తుఫాన్ బాధితులకు నష్టపరిహారం ఎప్పుడు చెల్లిస్తారు వినతి పత్రం అందజేసిన జిల్లా మైనార్టీ నాయకులు డాక్టర్ షేక్ మహబూబ్ వలి



మార్కాపురం మార్చి 12 (శ్రీ చక్ర)మార్కాపురం 2025 మెంత తుఫానుకు భారతదేశంలో అనేక రాష్ట్ర ల ప్రజలకు ప్రాణ ఆస్తి నష్టాలు జరిగాయి. మరియు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మార్కాపురం జిల్లా.తర్లుపాడు. మండలం.తుమ్మల చెరువు గ్రామ కాపురస్తురాలు ఆయన పటాన్ ఖాసింబి వారి ఇల్లు.కూలిపోంది అ.సమయంలో కుటుంబాన్ని..పంచాయతీ. అధికారులు.ఆ.కుటుంబానికి.సంబంధించినటువంటి వివరాలు తీసుకున్నారు. దాదాపు 5 నెలలు కావస్తున్నా ఆ కుటుంబానికి ఇంతవరకు ఎలాంటి నష్టపరిహారం లభించలేదు..ప్రకృతి వైపరీత్యం వలనకుటుంబం తమ నివాసం కోల్పోయినది. ముఖ్యమంత్రి సహాయక.నిధి.తరుపున. కుటుంబానికి.ఇంతవరకు నష్టపరిహారం ఎందుకు ఇవ్వలేదు..డాక్టర్ షేక్ మహబూబ్ వలి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని మండల తహసీల్దార్ కార్యాలయం లో వినతి పత్రాన్ని అందజేసారు మరియు తర్లుపాడు మండలం ఎంపీడీవోకి కూడా వినతి పత్రాన్ని అందజేసి అకుంబని నష్టపరి హారంతొందరగాచేయించడానికి ప్రభుత్వం దృష్టికి తీసుకోపాలని పేర్కొన్నారు .ఆ కుటుంబం నిరుపేదరికంలో జీవనం గడుస్తున్నారు. మెంత తుఫాను రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సాయం అందించడానికి భారతదేశపు.వివిధ. వ్యాపారవేత్తలు, వివిధ చిత్ర కళాకారులు, క్రీడాకారులు, వివిధ పారిశ్రామిక వేత్తలు మరియు అనేక వ్యక్తులు మన.ఆంధ్రప్రదేశ్.రాష్ట్ర .ముఖ్యమంత్రి కి , వివిధ మంత్రులకు మరియు ఎమ్మెల్యేలకు కొన్ని వందల వేల కోట్ల రూపాయలు సహాయక నిధి కింద అందించారు. మరియు కేంద్ర ప్రభుత్వం మెంతా తుఫానుకు సహాయ నిధులు అందించిన. కూటమి ప్రభుత్వం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన పఠాన్ ఖాసింబి ఆ నిరుపేద కుటుంబానికి ఇంతవరకు ఎందుకు ఆర్థిక.సహాయం.అందించలేకపోయింది.. ఇలాంటి మరో ఎన్నో కుటుంబాలు ఉన్నాయి ఆ కుటుంబాలకు కూడా ఆర్థిక సహాయం.తక్షణమే.అందించడానికి ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని డాక్టర్ మహబూబ్ వలి మీడియా ద్వారా పేర్కొన్నారు.ఆ కుటుంబానికి అద్దె ఇల్లులు దొరకక చాలా ఇబ్బందులు పడుతున్నారు కావున కూటమి ప్రభుత్వం కుటుంబానికి ఒక ఇల్లు వేసుకొనుటకు కాలనీ మంజూరు చెయ్యాలని ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్మెంట్ చైర్మన్ డాక్టర్ షేక్ మహబూబ్ వలి డిమాండ్ చేశారు.

## వైయస్సార్.కు.ఘననివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు

మార్కాపురం మార్చి12శ్రీ ( చక్రం)మార్కాపురం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్‌రెడ్డిస్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16 వసంతంలోనికి అడుగు పెట్టినసందర్భంగా మార్కాపురం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అన్న వెంకట రాంబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం నందు జెండా ఆవిష్కరించి, అనంతరం వైఎస్ఆర్సిపి శ్రేణులతో కలిసి గడియార స్తంభం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాన్ని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో నియోజ కవర్గ పరిశీలకులు బత్తుల అశోక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, ఉడుమ ల శ్రీనివాసరెడ్డి, ముఖ్య నాయకులు పాల్గొన్నారు



## లెప్రసీ ఆసుపత్రి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు.మంత్రి సుభాష్ తండ్రి సత్యం హామి





రామచంద్రపురం, మార్చి 12( శ్రీచక్ర) రామచంద్రపురంలో లెప్రసీ వ్యాధిగ్రస్తులు కోసం నిర్మించే ఆసుపత్రి భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ తండ్రి సత్యం లెప్రసి రోగులకు హామి ఇచ్చారు. ఈమేరకు గురువారం లెప్రసి వ్యాధిగ్రస్తులు చేస్తున్న ఆందోళనకు కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం అండగా నిలిచారు. లెప్రసీ రోగుల ఆసుపత్రి నిర్మాణం కోసం దానం చేసిన భూమిని కొందరు అన్యాక్రాంతం చేస్తున్నారంటూ లెప్రసీ వాళ్ళు చేస్తున్న శిబిరాన్ని ఆయన పలువురు కూటమి శ్రేణులతో కలిసి సందర్శించి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా రామచంద్రపురంలో గల లెప్రసీ ఆసుపత్రికి సంబంధించిన భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని కోరుతూ కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా స్థానిక లెప్రసీ ఆసుపత్రి ఎదుట శిబిరాన్ని ఏర్పాటు చేసి ధర్నా, ఆందోళన నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో వాసంశెట్టి సత్యం, కూటమి నాయకులతో కలిసి శిబిరాన్ని సందర్శించారు. తమ సమస్యను విన్నవిస్తూ టి ఎల్ ఎం సంస్థకు చెందిన లెప్రసి ఆసుపత్రిని పునః ప్రారంభించి, లెప్రసీ రోగులకు వైద్య సేవలు అందించాలని, ఆ భూముల్లో ఉన్న చెట్లను నరికి అక్రమంగా తరలించుకుపోయిన నిందితులపై చర్యలు తీసుకోవాలని, భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని, ఈ ఆవరణలో ఉన్న చర్చిని తెరిపించాలని సత్యం కు విన్నవించగా స్పందించిన సత్యం సంబంధిత తహసిల్దార్ బండి మృత్యుంజయరావు, మున్సిపల్ కమిషనర్ కెవి రాజు, అటవీశాఖ అధికారులతో మాట్లాడారు. అక్రమంగా తరలించకపోయిన వ్యక్తులపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, 22 (ఎ) లో ట్రస్టు భూములు పరిరక్షించాలని కోరారు. అలాగే ఈ విషయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ దృష్టికి తక్షణమే తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తాను అన్నారు.వారం రోజులు లోగా డిమాండ్ లన్ని పరిష్కరించేందుకు కృషి చేస్తానని సత్యం ఈసందర్భంగా హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉండవెల్లి శివ, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు జాస్తి విజయలక్ష్మి, క్లస్టర్ ఇంచార్జ్ కంచుమర్తి బాబురావు, కూటమి పార్టీ నాయకులు, కుష్టి వ్యాధిగ్రస్తుల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమం ప్రారంభం




పోలవరం మార్చి 12 (శ్రీ చక్ర)ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) ఆధ్వర్యంలో గిరిజన ప్రాంతాల్లో ఉన్న గిరిజన యువతకు క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేకంగా ట్రైబల్ స్పోర్ట్స్ టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.రాష్ట్రంలోని దూర ప్రాంత గిరిజన ప్రాంతాలైన పోలవరం మరియు నంద్యాల జిల్లాల్లో రంపచోడవరం మరియు సున్నిపేట గిరిజన పాఠశాలలు ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించనున్నారు. ఈ ప్రాంతాలు అత్యంత దూర ప్రాంతాల్లో ఉండటంతో పాటు కనెక్టివిటీ సౌకర్యాలు పరిమితంగా ఉండటం వల్ల ప్రస్తుతం జరుగుతున్న శాప్ లీగ్స్ ద్వారా ఈ ప్రాంతాల క్రీడాకారులను పూర్తిగా గుర్తించడం సాధ్యం కావడం లేదు. ఈ కారణంగా అక్కడి గిరిజన యువతలో ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ప్రత్యేక టాలెంట్ హంట్ కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించారు.మిగిలిన 26 జిల్లాల్లో ఇప్పటికే కొనసాగుతున్న శాప్ లీగ్స్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించడం జరుగుతుంది. ఈ లీగ్స్ ద్వారా ఎంపికైన ప్రతిభావంతులైన క్రీడాకారులను ఆయా క్రీడా విభాగాలలో మరింత శిక్షణ అందించేందుకు శాప్ స్పోర్ట్స్ అకాడమీలు మరియు స్పోర్ట్స్ స్కూల్స్ లో చేర్పించనున్నారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల నుండి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి, వారికి మెరుగైన శిక్షణ మరియు అవకాశాలు కల్పించడం లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ ముందుకు సాగుతుందని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి తెలిపారు.

# "జనసేన సిద్ధాంతాలు కోసం మనసుతో మానవసేవ"


**జనసేన సభ్యత్వానికి నేను సైతం అంటూ డిఎన్ఎఫ్ చేయూత.**
**జనసేన యువనేత డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు డా:నాగేంద్ర వెల్లడి**
**గతసంవత్సరం535 సభ్యత్వాలకు పూర్తిస్థాయిలో ఎమౌంట్‌చెల్లింపు**
**ఆసక్తి ఉన్నా ఆర్థికంగా కట్టలేని యువతకు ప్రాధాన్యత**
**ఇప్పటికే వెయ్యి నమోదు,2 వేలు సభ్యత్వాలు టార్గెట్**
**జనసేన సిద్ధాంతాల కోసం తన చిన్న ప్రయత్నం :నాగేంద్ర**



కాజులూరు, మార్చి 12(శ్రీచక్ర)రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా జరుగుతున్న జనసేన పార్టీ సభ్యత్వాలకు తన వంతు చేయూతగా ఉత్సాహం వంతులై ఉండి ఆర్థికంగా కట్టలేని యువతకు తన డిఎన్ఎఫ్ సంస్థ తరపున 50 శాతం సభ్యత్వ రుసుము చెల్లించనున్నట్లుగా జనసేన యువనేత, డిఎన్ఎఫ్ వ్యవస్థాపకులు,బందనపూడి సర్పంచ్ దేగల తిరుమలవేణి సత్యనారాయణ తనయుడు, డాక్టర్ దేగల నాగేంద్ర వెల్లడించారు. ఈమేరకు ఆయన గురువారం ఈవిషయాన్ని ఒక ప్రకటన ద్వారా పేర్కొన్నారు.రామచంద్రపురం నియోజకవర్గంలో జనసేన సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టిన ప్రతి కార్యకర్త, అభిమాని జనసేన కుటుంబంలో చేరాలనే సంకల్పంతో తాను ఈవిధంగా ప్రోత్సహిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఒక్కో సభ్యత్వానికి ?200 మాత్రమే ప్రజల నుండి తీసుకుంటూ,మరొక ?200 నేను తన డిఎన్ఎ (దేగల నాగేంద్ర ఫౌండేషన్) ద్వారా చెల్లిస్తూ సభ్యత్వ నమోదు చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఇది నా రాజకీయ లబ్ది కోసం ఎంతమాత్రం కాదని నాగేంద్ర స్పష్టం చేశారు.తమ జనసేనపార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆలోచనలు, జనసేన సిద్ధాంతాలు మరింత మంది యువతకు చేరాలనే లక్ష్యంతో చేస్తున్న చిన్న ప్రయత్నం మాత్రమే అని పేర్కొన్నారు.జనసేన సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని నాగేంద్ర ఈసందర్భంగా యువతకు, అభిమానులకు పిలుపు నిచ్చారు.రామచంద్రాపురం నియోజకవర్గ ప్రజలందరూ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు నాగేంద్ర తన పేర్కొన్నారు.“ జన సిద్ధాంతాల కోసం మనసుతో మానవసే సేవ” నాగేంద్ర.తాను రాజకీయాల కోసం సేవాకార్యక్రమాలు చేయడంలేదని తాను స్వతహాగా పవన్ కళ్యాణ్ అభిమానిని తన చిన్న తనం నుండి పవన్ కళ్యాణ్ అంటే అమితమైన ప్రేమ నాటి నుండి ఆయన సినిమాలు చూస్తూ ఆయనలా హెయిర్ స్టైల్ ,వస్త్రాలంకరణ ,చేసుకుంటూ ఒక రోల్డ్ మోడల్ తల్లి,దండ్రి పవన్ కళ్యాణ్ గా పెరిగినట్లు పేర్కొన్నారు.2014లో బందనపూడి గ్రామంలో ప్రస్తుత ఎమ్మెల్యే పంతం నానాజీ తో జనసేన స్తూపాన్ని ప్రారంభించినట్లు చెప్పారు అలాగే గ్రామానికి తన తల్లి తిరుమల వేణి సర్పంచ్ కావడంతో అనివార్యం కారణాలతో ముందుకు రాలేదని పవన్ కళ్యాణ్ మీద అమితమైన ప్రేమ,అభిమానం,ఆయన సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి తాను వంతుగా ఈకార్యక్రమలు చేస్తున్నానని పేర్కొన్నారు. తాను సంపాదించిన దానిలో తనవంతుగా కొంత మేర ఆర్థిక సహాయం చేసి సేవాభావంతో ముందుకు వెళుతున్నట్లు జనసేన యువనేత డా: నాగేంద్ర పేర్కొన్నారు.తన రాజకీయ గురువులు స్ఫూర్తితో తనవంతుగా సేవాకార్యక్రమాలు చేస్తూ తృప్తి పొందుతున్నానని అన్నారు.ఆపన్నులను ఆదుకునేందుకు ఇటీవల తాను డిఎన్ఎఫ్ సంస్థను స్థాపించానని సేవాకార్యక్రమాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత సంవత్సరం తనవంతుగా 535 జనసేన సభ్యత్వాలు 500 రూపాయలు తానే స్వయంగా కట్టి యువతకు అందజేయడం జరిగిందని పేర్కొన్నారు.అలాగే వాటిలో నాలుగైదు కుటుంబాలు వివిధ రకాల ఇన్సూరెన్స్ సదుపాయం పొందడం వారి కళ్ళల్లో తాను చూచిన కన్నీళ్లు తన హృదయాన్ని తాకడంతో ఈసారి తమ పార్టీ పట్ల మరింత బాధ్యతగా మరిన్ని సభ్యత్వాలు చేయాలన్న సంకల్పంతో డిఎన్ఎఫ్ సంస్థ ద్వారా ముందుకు వెళుతున్నట్లు నాగేంద్ర పేర్కొన్నారు.

## వంట గ్యాస్ కొరతపై జరుగుతున్న ప్రచారం అవాస్తవం: బిజెపి రాష్ట్ర నేత డా. ఏలూరి రామచంద్రారెడ్డి.

మార్కాపురం: మార్చి 12 ( శ్రీ చక్ర)మార్కాపురం రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత ఏర్పడిందని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల్లో అపోహలు కలిగించే విధంగా కొన్ని రాజకీయ పార్టీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆయన విమర్శించారు. దేశంలో వంట గ్యాస్‌కు ఎలాంటి కొరత లేదని, కాంగ్రెస్ వంటి పార్టీలు కృత్రిమ కొరత సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఈ విధమైన అపోహలను నమ్మకుండా వాస్తవాలను గుర్తించాలని



ఆయన కోరారు. గల్ఫ్ యుద్ధం కారణంగా భారత్ లో గ్యాస్ ఇబ్బందులు తలెత్తుతాయని గ్రహించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుందని ఆయన అన్నారు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం దేశ అవసరాలకు మించి ఇంధన నిల్వలను సమకూర్చిందని, అవసరమైనప్పుడు ఉపయోగించుకునేలా ప్రత్యామ్నాయ మార్గాలను కూడా సిద్ధంగా ఉంచిందని ఆయన తెలిపారు. దేశ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## రవాణా శాఖ డీ టీ వో ను మర్యాదపూర్వం.గా కలి సి బిజెపి నాయకులు

మార్కాపురం మార్చి 12 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా రవాణా శాఖ డీటీవో గా నియమితులైన చంద్ర రాంబాబు ని బిజెపి రాష్ట్ర నాయకులు పీవీ కృష్ణారావు ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మార్కాపురం ప్రసిద్ధిగాంచిన పలకలలు బహుకరించి మార్కాపురం ప్రాంత ప్రజల రవాణా అవసరాలను వారికి తెలియజేయడం జరిగినది ప్రతిరోజు మార్కాపురం పట్టణం నుండి వ్యవసాయ కూలీలుగా వందలాది మంది మహిళలు చుట్టుప్రక్కల మండలాలకు వెళుచుంటారని వారికి సురక్షితమైన రవాణా సౌకర్యం ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించాలని గతంలో ఎంతోమంది వ్యవసాయ కూలీలు మరణించాలని ఇకమీదట పునరావృతం కాకుండా చూడాలని అలాగే ఉచిత బస్సులు వచ్చిన తర్వాత ఆటోడ్రైవర్లకి ఉపాధి తగ్గిందని వారిని కూడా దృష్టిలో ఉంచుకొని వారికి న్యాయం జరిగేటట్టు చూడాలని కోరాము ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డాక్టర్ కిరణ్ రంగనాయకులు నవీన్ బంగారు బాబు తదితరులు పాల్గొన్నారు



# ఈ సారి వారసులకు షాక్ తప్పదా

తిరుపతి, మార్చి 12, 2024లో ఘోర పరాజయం. ఆల్‌మోస్ట్ వైసీపీ శూన్యం నుంచి తిరిగి బౌన్స్ బ్యాక్ కావాల్సి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రయోగాలు చేసే పరిస్థితి లేదంటున్నారట వైసీపీ అధినేత జగన్. నియోజకవర్గాలపై పట్టున్న నేతలు..రాజకీయంగా అనుభవం ఉన్న లీడర్లు, కుల బలం ఉన్న నేతలకే మళ్లీ టికెట్ ఇచ్చే యోచనలో ఉన్నారట. కానీ చాలామంది నేతలు..వయోభారమనో..తాము యాక్టీవ్‌గా ఉన్నప్పుడే వారసులను రాజకీయాల్లోకి తేవాలని ఆశపడుతున్నారట. అందుకే తమ కొడుకు, కూతురుకు టికెట్ కావాలని ఇప్పటినుంచే అర్జీలు పెట్టుకున్నారట. ఇలా వైసీపీలో చాలామంది లీడర్ల వారసులు రాబోయే ఎన్నికల్లో పోటీకి సిద్ధపడుతున్నారట. 2024లోనే టికెట్ ఆశించిగా కొందరికి తప్ప..మిగతా చోట్ల తండ్రులనే రంగంలోకి దించారు. కొన్ని చోట్ల అధినాయకత్వాన్ని మెప్పించి ఒప్పించి కొందరు లీడర్లు తమ వారసులకు టికెట్లు ఇప్పించుకున్నా పరాభావం తప్పలేదు. దాంతో వైసీపీ హైకమాండ్ ఆలోచనలు మారాయని అంటున్నారు. ఈసారి ఎన్నికలు 2024 కంటే ఎంతో ప్రతిష్టాత్మకమైనవి అని వైసీపీ పెద్దలు భావిస్తున్నారట. దాంతో వారసులకు నో చాన్స్ అన్న చర్చ అయితే ఫ్యాన్ పార్టీలో జోరుగా సాగుతోందని చెబుతున్నారు.గత ఎన్నికల్లో తిరుపతి నుంచి భూమన కరుణాకర్‌రెడ్డి తనయుడు భూమన అభినయ్ రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. అలాగే చంద్రగిరి నుంచి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, మచిలీపట్నం నుంచి పేర్ని కిట్టూ పోటీ చేసినా గెలవలేకపోయారు. దాంతో ఈసారి వీరి ప్లేస్ లో తండ్రులనే పోటీకి రెడీ కావాలని వైసీపీ హైకమాండ్ సూచించిందని అంటున్నారు. ఈ క్రమంలోనే తిరుపతి మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి తిరిగి యాక్టివ్ అయ్యారని చర్చించుకుంటున్నారు. భూమన పార్టీ నేతలతో కూడా ఎక్కువగా సమావేశాలు జరుపుతున్నారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేస్తానని కూడా సంకేతాలు ఇస్తున్నారట.తన కుమారుడికి రాజకీయంగా ఎంతో భవిష్యత్తు ఉందని వైసీపీకి రాబోయే ఎన్నికలు కీలకం కావడంతో తానే పోటీకి సిద్ధమవుతున్నానని చెబుతున్నారట. ఇక మాజీ మంత్రి పేర్ని నాని అయితే మచిలీపట్నంలో తన కుమారుడినే పోటీకి పెట్టాలని చూస్తున్నారట. చెవిరెడ్డి భాస్కరరెడ్డి అదే ఆలోచనలో ఉన్నారని..మరోసారి మోహిత్‌రెడ్డినే బరిలోకి దించబోతున్నారట.వీళ్లు ఆల్రెడీ పోటీ చేసి ఓడిన నేతలు. వాళ్లకు టికెట్ ఇచ్చేందుకు వైసీపీ అధిష్టానం సుముఖంగా లేదంటున్నారు. అలాంటిది మరికొందరు నేతలు రాబోయే ఎన్నికల్లో తమ కూతురు, లేదా కొడుకును బరిలోకి దింపాలనుకుంటున్నారు. అయితే కీలక స్థానాలలో తండ్రులే పోటీ పడితే మంచి రిజల్ట్స్ వస్తాయన్నది వైసీపీ హైకమాండ్ ఆలోచనగా చెబుతున్నారు. ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ తన కుమారుడు బొత్స సందీప్‌ను చీపురుపల్లి నుంచి దించాలని అనుకుంటున్నారట. అలాగే మాజీ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి తన కుమార్తెకి టికెట్ కోరబోతున్నారట. శ్రీకాకుళంలో ధర్మాన సోదరులు తమ కుమారులనే పోటీకి దించే యోచనలో ఉన్నారని తెలుస్తోంది.అయితే జగన్ వీరికి గ్రీన్ సిగ్నల్ ఇస్తారా లేదా అన్నది సస్పెన్స్‌గా మారింది. వారసులకు టికెట్ ఇవ్వడం పక్కన పెట్టి..సీనియర్ లీడర్లను ఎంపీలుగా బరిలోకి దించాలనేది జగన్ ఆలోచనగా చర్చించుకుంటున్నారు. ఇప్పటికే పోటీ చేసి ఓడిన వారసులకు మళ్లీ టికెట్ దక్కేనా? కొత్తగా వారసులకు సీటు ఇచ్చేందుకు జగన్ ఓకే చెప్తారా? అనేది ఇప్పటికైతే తేలని అంశంగా ఉంది. అయితే అధికారంలో ఉన్న టీడీపీ నెమ్మదిగా సీనియర్లను సైడ్ చేస్తూ యంగ్ లీడర్లకు అవకాశాలు ఇస్తుంటే.. వైసీపీ మాత్రం సీనియర్లను వదలకూడదని పట్టుదలగా ఉండటం ఆసక్తికరంగా మారింది.

# పాదయాత్రకు పక్కా ప్లాన్



విజయవాడ, మార్చి 12, దయాత్రకు గట్టిగానే ప్లాన్ చేస్తున్నారు. గతంలో ఆయన 16 నెలల పాటు పాదయాత్ర చేశారు. ఈసారి మాత్రం 18 నుంచి 20 నెలల సమయం పట్టే అవకాశం ఉంది ఆయన పాదయాత్రకు. అందుకు అనుగుణంగా కార్యాచరణ ప్రారంభించారు. అయితే ఈ పాదయాత్ర మునుపటి మాదిరిగా కొనసాగే అవకాశం లేదు. ఎందుకంటే పాదయాత్ర అంటేనే ఖర్చుతో కూడుకున్న పని. అందుకే ఈసారి ఒక ప్లాన్ చేస్తున్నారట. ముందుగానే అభ్యర్థులను ప్రకటించాలన్న ఆలోచనతో ఉన్నారట. నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందన్న సమాచారం ఉంది. పాదయాత్ర చేసే సమయానికి పునర్విభజన అనేది ఒక కొలిక్కి రానుంది. తద్వారా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించనున్నారు జగన్మోహన్ రెడ్డి. తద్వారా పాదయాత్ర బాధ్యతలను వారికి కట్టబెట్టనున్నట్లు తెలుస్తోంది.2017లో పాదయాత్ర ప్రారంభించారు జగన్మోహన్ రెడ్డి. పార్టీ ప్లీనరీ నిర్వహించి పాదయాత్ర మొదలు పెడుతున్నట్లు ప్రకటన చేశారు. నవరత్నాలు ప్రకటించారు. పనిలో పనిగా వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ను పార్టీ శ్రేణులకు పరిచయం చేశారు. కానీ ఈసారి మాత్రం ఎటువంటి ప్రకటనలు ఉండవని తెలుస్తోంది. నేరుగా పెరిగిన నియోజకవర్గాలతో కలిపి అభ్యర్థులను ప్రకటించి పాదయాత్ర మొదలు పెడతారని తెలుస్తోంది. తద్వారా ముందుగానే టికెట్ల విషయంలో క్లారిటీ ఇస్తే నేతలు బాగా కష్టపడతారు అనేది ఒక అంచనాగా తెలుస్తోంది. అభ్యర్థులను ముందుగా ప్రకటించడం ద్వారా ఒక ఊపు తేవాలని చూస్తున్నారు. పైగా పాదయాత్రకు ఎటువంటి అడ్డంకులు ఉండకుండా చేయాలని భావిస్తున్నారు.2023లో లోకేష్ పాదయాత్ర కొనసాగింది. ఆ వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలో ఉంది. లోకేష్ పాదయాత్రకు ఎన్ని అడ్డంకులు సృష్టించాలో అన్ని సృష్టించారు. అడ్డుకునే ప్రయత్నం చేశారు. చివరకు పాదయాత్రలో మైకులను సైతం తీసుకుపోయారు. వాహనాలను సైతం పట్టుకుపోయారు. పోలీసుల రక్షణ లేకుండా పోయింది. చివరకు లోకేష్ పాదయాత్రను మరింత డామేజ్ చేసేందుకు సోషల్ మీడియా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఎవరు టిడిపి నేతలు తెలుసుకోలేని పరిస్థితి అప్పట్లో పాదయాత్ర లో ఉండేది. దానిని తట్టుకొని పాదయాత్రను పూర్తి చేయగలిగారు లోకేష్. ఇప్పుడు కచ్చితంగా ఆ పరిస్థితి జగన్మోహన్ రెడ్డికి సైతం ఉంటుంది. మరి ఆయన తట్టుకొని నిలబడగలరా అన్నది చూడాలి.కళ్ళముందు బలమైన అధికారపక్షం ఉంది. గతంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి విడివిడిగా ఉండేవి. తెలుగుదేశం ప్రభుత్వం సైతం జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర విషయంలో పూర్తి స్వేచ్ఛ ఇచ్చింది. దారి పొడవునా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చెట్లు, విద్యుత్ స్తంభాలు, ప్రభుత్వ ఆస్తులకు పార్టీ రంగులు వేసేసారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రకు గుర్తుగా వైసీపీ రంగులు వీరవిహారం చేశాయి. అయితే ఈసారి అది వర్కౌట్ కాదు. ఎందుకంటే ప్రభుత్వం ఖచ్చితంగా దృష్టి పెడుతుంది. కేంద్ర ప్రభుత్వం సైతం కలుగజేసుకుంటుంది. అటువంటి చర్యలను మూడు పార్టీలు అడ్డుకుంటాయి కూడా. అందుకే ఈసారి జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర పై అనేక రకాల సందేహాలు ఉన్నాయి. వీటికి తోడు అనేక పాత కేసులు తెరపైకి వస్తున్నాయి. ఈ పరిణామాలన్నీ చాలా ఇబ్బందికరమే. మరి జగన్మోహన్ రెడ్డి ఎలా అధిగమిస్తారో చూడాలి.

## మెజారిటీ మంత్రులకు ఉద్వాసన..

### ఈ ఐదుగురికి ఛాన్స్..

విజయవాడ, మార్చి 12, రాజకీయాలు అన్నాక రకరకాల రూమర్లు వస్తుంటాయి. ముఖ్యంగా సర్వే సంస్థలు కొన్ని అంచనాలు వెల్లడిస్తుంటాయి.. అయితే అలా ఫలితాలు విడుదల చేసిన సర్వే సంస్థల విశ్వసనీయత బట్టి అవి ఆధారపడి ఉంటాయి. నమ్మాలా వద్దా అనేది ఎదుటి వ్యక్తి నమ్మకం బట్టి ఉంటుంది. అయితే తాజాగా సర్వేలు నిర్వహించే రైజ్ సంస్థ నిర్వాహకుడు ప్రవీణ్ పుల్లట రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ పై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉగాదికి కానీ.. తరువాత కానీ మంత్రివర్గ విస్తరణ ఖాయమని చెబుతున్నారు. రాష్ట్ర మంత్రివర్గంలోకి ఓ ఐదుగురిని తీసుకోవడం ఖాయమని చెప్పుకొస్తున్నారు. ఆయన పేరుతో సోషల్ మీడియాలో ఒక పోస్టు పెట్టారు. విపరీతంగా వైరల్ అవుతుంది. 2024 జూన్ 4న ఫలితాలు వచ్చాయి. అదే నెల 12న ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు, ఓ 24 మంది మంత్రులు ప్రమాణ స్వీకారం చేశారు. ఒక మంత్రి పదవిని ఖాళీగా ఉంచారు. పవన్ కళ్యాణ్ కీలకమైన నాలుగు శాఖలకు మంత్రి బాధ్యతలు తీసుకోవడంతో పాటు డిప్యూటీ సీఎం హోదా కూడా తీసుకున్నారు.. అయితే ఖాళీగా ఉన్న మంత్రి పదవి ఎమ్మెల్సీ నాగబాబుతో భర్తీ చేయనున్నారు. అదే సమయంలో కొత్తగా ఓ ఐదుగురిని మంత్రివర్గంలోకి తీసుకోనున్నారు. ప్రవీణ్ పుల్లట ఇదే విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ బెందాళం అశోక్, పల్లా శ్రీనివాస్, కొణతాల రామకృష్ణ, మద్దిపాటి వెంకటరాజు, వేమిరెడ్డి లను రాష్ట్ర మంత్రివర్గంలోకి తీసుకుంటారని డాక్టర్ ప్రవీణ్ పుల్లట వెల్లడించారు.ఇందులో శ్రీకాకుళం జిల్లాకు చెందిన బెందా ళం అశోక్ ఇచ్ఛాపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వరుసగా మూడుసార్లు గెలిచారు. సౌమ్యుడుగా పేరు ఉంది. ఈసారి ఆయనకు చాన్స్ ఇస్తారని తెలుస్తోంది. ఒకవైపు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ ను మంత్రివర్గంలోకి తీసుకుంటారని సమాచారం. రాష్ట్రంలోనే అత్యధిక మెజారిటీతో గెలిచారు శ్రీనివాస్. మంత్రివర్గంలోకి తీసుకుంటారని భావించిన చివరి నిమిషంలో రాష్ట్ర అధ్యక్ష పదవి అప్పగించారు. విస్తరణలో ఆయనకు తప్పకుండా ఛాన్స్ ఇస్తారని ప్రవీణ్ పుల్లట చెబుతున్నారు. అనకాపల్లి జనసేన ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు సైతం ఛాన్స్ ఉండనుంది. ఇప్పటికీ ఆయన సీనియర్ నాయకుడిగా గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పదవి చేపట్టారు. మరోవైపు గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజుకు ఛాన్స్ ఇస్తారని చెబుతున్నారు. ఆయన చంద్రబాబుతో పాటు లోకేష్ కు సన్నిహితుడు. పార్టీకి విలువైన సేవలు అందించారు. మరోవైపు నెల్లూరు జిల్లా కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డికి ఛాన్స్ తప్పకుండా దక్కుతుందని చెబుతున్నారు. ఆమె భర్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ సభ్యుడు. ఎన్నికలకు ముందు తన భార్యతో కలిసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి గుడ్ బై చెప్పారు. తెలుగుదేశం పార్టీలో చేరారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు ఇప్పుడు ఆమెను మంత్రివర్గంలోకి తీసుకుంటారని ప్రవీణ్ పుల్లట చెప్పుకొస్తున్నారు. గతంలో ఎన్నికలకు ముందు టిడిపి కూటమికి అనుకూలమైన ఫలితాలు ఇచ్చారు ప్రవీణ్ పుల్లట. అవి నిజమని తేలాయి. అందుకే ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి ఆయన మాటలు.

## ఆస్పత్రులలో ఏఐ సాయంతో వైద్య సేవలు

గుంటూరు మార్చి 12, ఏపీ ప్రభుత్వం ఏఐ సాయంతో వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. 18 ప్రభుత్వాసుపత్రుల్లో సుమారు 40 పరికరాల ద్వారా పైలట్ ప్రాజెక్టు కింద సరికొత్త ఆవిష్కరణల ద్వారా వైద్య సేవల్లో కీలకమైన స్క్రీనింగ్, కన్ఫర్మేషన్ పరీక్షలు చేస్తున్నారు. ఈ మేరకు తక్కువ సమయంలో వ్యాధులు ఖరారు చేయడం, అత్యుత్తమ వైద్యం అందిచొచ్చని చెబుతున్నారు అధికారులు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.ఆంధ్రప్రదేశ్‌లోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఏఐ సేవల్ని అందుబాటులోకి తీసుకురావాని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో 18 స్టార్టప్ సంస్థలతో కలిసి వైద్య పరీక్షలు, ఇతర సేవల్ని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకొచ్చారు. ఏఐ సేవలతో అతి తక్కువ సమయంలో వ్యాధి నిర్ధారణ, రోగులకు చికిత్స అందించే సమయం కూడా ఆదా అవుతుందంటున్నారు. విశాఖపట్నం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం ప్రభుత్వ ఆస్పత్రులు.. పార్వతీపురం, రాజానగరం, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, సత్తెనపల్లి ప్రాంతీయ ఆసుపత్రి, తెనాలిలోని జిల్లా ఆస్పత్రి, ఇతర చోట్ల పైలట్ ప్రాజెక్టు విధానంలో ఈ సేవల్ని ప్రారంభించారు. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా వీటి ఫలితాలను విశ్లేషించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు నివేదక ఇస్తామని వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ తెలిపారు.వ్యాధుల్ని ప్రాథమిక పరీక్షలతో గుర్తించి.. తక్కువ సమయంలో మెరుగైన వైద్యసేవలు అందించొచ్చు. డాక్టర్లు, పేషెంట్ల మధ్య సంభాషణ రికార్డు చేస్తారు ఏఐ అప్లికేషన్ల సాయంతో పరీక్షలు చేసి ప్రాథమిక దశలోనే సమస్యల్ని గుర్తిస్తున్నారు. ఆయా ఆస్పత్రుల్లో క్యాన్సర్ గుర్తింపు, క్షయను గుర్తించడానికి, షుగర్, కిడ్నీ, థైరాయిడ్, రక్తపరీక్షలు కూడా ఏఐ ఆధారిత పరికరాలతో చేస్తున్నారు. గుండె సమస్యలు, ఐసీయూలో ఉన్నవారికి బీపీ, పల్స్, టెంపరేచర్, ఆరోగ్య పరిస్థితి పర్యవేక్షణ లాంటి మరికొన్ని చోట్లో అందుబాటులో ఉన్నాయి. ఏఐ సాయంతో ఏపీ ప్రభుత్వం వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు మంత్రి సత్యకుమార్. రాష్ట్రంలో ఎంపి క చేసిన 18 ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఒకేసారి 40 పరికరాల ద్వారా వైద్య సేవలు అందిస్తున్నారు.విశాఖపట్నంలో 'పింక్ సఖి శారీ వాక్' నిర్వహించారు.. క్యాన్సర్‌పై అవగాహన కలిగించడానికి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ వాక్‌ను రాహుల్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ మేరకు బీచ్ రోడ్డులో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ వాక్‌కు సినీ నటి, లైఫ్ ఎగైన్ సంస్థ వ్యవస్థాపకురాలు గౌతమి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అలాగే ఈ అవగాహన ర్యాలీలో నగరానికి చెందిన మహిళలు భారీగా పాల్గొన్నారు.

## ఏపీలో ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ కార్డు

నెల్లూరురు మార్చి 12, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజుల్లో పౌర సేవల్ని త్వరగా అందించేందుకు, సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు (ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విధానం అమలు చేయనున్నారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో త్వరలోనే ఫ్యామిలీ కార్డు (స్మార్ట్ కార్డ్) విధానం తీసుకొస్తున్నామన్నారు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్. ఈ కార్డుతో సంక్షేమ పథకాలను అనుసంధానం చేస్తారని.. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్డుతో సూపర్ సిక్స్ పథకాలను కనెక్ట్ చేస్తామంటున్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు పీయూష్ కుమార్.ఏపీ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొస్తోంది.. ఫ్యామిలీ స్మార్ట్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఈ కార్డులో 26 అంశాలతో (ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్–రూరల్ ప్రాపర్టీ వంటి వివరాలు) డేటాబేస్ రూపొందించనున్నారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉండగా.. ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించేలా ప్లాన్ చేశారు అధికారులు. ఈ ఫ్యామిలీ కార్డును క్యూఆర్ కోడ్‌తో రూపొందించనున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుస్తుంది.. కుటుంబానికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు.

# యువనేతలకు పోటీ చేసేదెక్కడ

నెల్లూరు, మార్చి 12, (న్యూస్ పల్స్) వైసీపీ 20 నెలలుగా అధికారం కోల్పోయామనే బాధ వెంటాడుతూనే ఉంది. మళ్లీ పవర్‌లోకి వస్తామా? ఫీల్డ్‌లోకి దిగి పనిచేస్తే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయో? లేదో? అనే డైలమా కంటిన్యూ అవుతోంది. ఓవైపు వైసీపీ లీడర్లు..క్యాడర్..డైలమాలో ఉంటే..కొన్ని చోట్ల టికెట్ ఫైట్ నడుస్తుంది. మరికొన్ని చోట్ల నడిపించే నాయకుడు లేక క్యాడర్ అయోమయంలో పడిపోయిందట. ఇక కొందరు ముఖ్యనేతల పరిస్థితి ఇంకా గమ్మత్తుగా ఉందట. పేరు గొప్పగా ఉన్నా చెప్పుకోవడానికి తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందని మధన పడుతున్నారట.వైసీపీకి చెందిన పలువురు యువనేతలు అయితే అధినేత నిర్ణయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారట. గత ఎన్నికల్లో ఎక్కడ పోటీ చేయాలని ఆదేశిస్తే అక్కడ పోటీ చేశాం. అప్పుడు అధికారం ఉంది గెలుస్తామనే ధీమా ఉండేది. ఇప్పుడు అపోజిషన్‌లో ఉన్నామ్. అసలే పరిస్థితులు బాలేవు. పైగా ప్రతిపక్షంలోకి వచ్చి 20 నెలలు గడిచిపోయింది. ఎన్నికలకు ఇంకా మూడేళ్ల టైమ్ ఉన్నా జమిలి ఎలక్షన్స్ వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే త్వరగా ఏదో ఒక నియోజకవర్గానికి ఇంచార్జ్‌గా నియమిస్తే వెళ్లి అక్కడ పనిచేసుకుంటామంటూ అర్జీలు పెట్టుకుంటున్నారు పలువురు ఫ్యాన్ పార్టీ లీడర్లు. అప్పటిలోగా రాజకీయంగా అడుగు తీసి అడుగు వేయాలంటే ఆలోచించే పరిస్థితిని ఫేస్ చేస్తున్నారట. తమకంటూ ఓ నియోజకవర్గం లేకుండా పోయిందన్న భావనలో ఉన్నారటవిజయవాడ తూర్పు నియోజకవర్గంలో దేవినేని అవినాష్ యువ నాయకుడిగా దూకుడు ప్రదర్శిస్తున్నారు. కూటమిపై విమర్శనాస్త్రాలు సంధిస్తూ..బలమైన కౌంటర్ ఇస్తూ నిలదొక్కుకునే ప్రయత్నం చేస్తున్నారు. పైగా కమ్మ సామాజికవర్గంలో అంతో ఇంతో మద్దతున్న నేత. కానీ వచ్చే ఎన్నికల్లో ఆయన ఎక్కడి నుంచే పోటీ చేస్తారు? అంటే..ఇప్పటికైతే నో క్లారిటీ. దీంతో ఆయన ఎటువైపు అడుగు వేయాలన్నది తేల్చుకోలేకపోతున్నారట. విజయవాడ ఎంపీగా పోటీ చేయాలని కొంతసేపు..కాదు పెనమలూరు నియోజకవర్గం ఇస్తామని మరోసారి..మచిలీపట్నం నుంచి పోటీ చేయించే యోచన అంటూ ఇంకోసారి లీకులు ఇస్తుండటంతో దేవినేని అవినాష్ సందిగ్ధంలో పడ్డారట.ఇక విజయవాడ పశ్చిమలో పోతిన వెంకట మహేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ ఇద్దరిలో ఎవరికి టికెట్ ఇస్తారో తెలియని పరిస్థితి. అటు నెల్లూరు సిటీ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ అయితే సైలెంట్ మోడ్‌లో ఉన్నారు. గత ఎన్నికల్లో ఆయనను నరసరావుపేట ఎంపీగా పోటీ చేయించారు. కానీ ఆయన అక్కడ ఓడిపోయారు. దీంతో మళ్లీ తిరిగి తన సొంత నియోజకవర్గానికి వెళ్లాలనుకుంటున్నారు. కానీ అక్కడ గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన అడాల ప్రభాకర్‌రెడ్డి మళ్లీ టికెట్ ఆశించే అవకాశం ఉందంటున్నారు. దీంతో తిరిగి సొంత సెగ్మెంట్ నుంచి పోటీ చేయడంపై అనిల్‌కుమార్ యాదవ్‌కు అధిష్టానం నుంచి అభయం దక్కలేదంటున్నారు. అటు గుడివాడ అమర్‌నాథ్ తనను గాజువాక ఇంచార్జ్‌గా నియమించడంపై అసంతృప్తిగా ఉన్నారట.ఇలా గత ఎన్నికల్లో నియోజకవర్గాలు మార్చి అధిష్టానం మరో చోటు నుంచి పోటీ చేయించిన నేతలంతా పొలిటికల్ ఫ్యూచర్‌పై డైలమాలో ఉన్నారట. వచ్చే ఎన్నికల్లో ఎక్కడి నుంచి పోటీ చేయాలనే దానిపై క్లారిటీ లేకపోవడంతో లైమ్‌లైట్‌లో ఉండేందుకు ఇష్టపడట్లేదట. ఏదో ఒక నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఇప్పటినుంచే పని చేసుకుంటూపోతేనే పట్టు సాధించే అవకాశం ఉంటుందని..లేకపోతే గత ఎన్నికల లాగా లాస్ట్ మూమెంట్‌లో నియోజకవర్గాలు మారిస్తే కష్టమే అంటున్నారు ఫ్యాన్ పార్టీ లీడర్లు. రాష్ట్రవ్యాప్తంగా చాలామంది నేతలు జగన్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నారట. నియోజకవర్గ ఇంచార్జ్‌లు, కీలక నేతలు పోటీ చేసే స్థానాలపై వైసీపీ అధినేత ఎప్పుడు డెసిషన్ తీసుకుంటారోనన్నది సస్పెన్స్‌గా మారింది

# బద్వేల్ పట్టణంలో పరిశుభ్రత, భద్రత, అభివృద్ధి మా ధ్యేయం

### మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జి రితేష్ రెడ్డి

బద్వేలు ,బద్వేల్ పట్టణ అభివృద్ధి, పరిశుభ్రత ప్రజల భద్రతే తమ ముఖ్య లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ రితేష్ రెడ్డి గురువారం తెలిపారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుండి ఈ రోజు వరకు బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలో భారీ స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. బద్వేల్ నియోజకవర్గ ఇంచార్జ్ రితేష్ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మంత్రి పి. నారాయణని కలిసి బద్వేల్ మున్సిపాలిటీకి అవసరమైన నిధులు తీసుకువచ్చి పట్టణ అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.అమృత్ పథకం కింద సుమారు ?120 కోట్ల వ్యయంతో బద్వేల్ పట్టణంలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని తెలిపారు. అదేవిధంగా నాగుల చెరువు సుందరీకరణ కోసం కూడా ప్రత్యేకంగా నీటి వనరులు తీసుకురావడం జరిగిందని వివరించారు.అలాగే పట్టణంలో ఎప్పుడూ లేనివిధంగా సిసి రోడ్లు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు చేపట్టడం జరిగిందని, ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే రోడ్లు వేయాలనే సంకల్పంతో ప్రజల సమస్యలను గుర్తించి వార్డ్ వారీగా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. మున్సిపాలిటీలో డ్రైనేజ్ వ్యవస్థ కు 32 కోట్ల నిధులు మంజూరు కోసం డీఆర్ ప్రతి వార్డులో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు పరచడానికి తయారు చేస్తున్నామని తెలిపారు.

# అభయారణ్యానికి చేరుకున్న పెద్దపులి

కాకినాడ , కాకినాడ జిల్లాలో కలవరపెడుతున్న పెద్దపులి ప్రత్తిపాడు మండలం దారపల్లి జలపాతానికి చేరువలో అభయారణ్యానికి చేరుకుంది. పెద్ద పులి సంచారం పోలవరం ,కాకినాడ జిల్లాలలో కలకలం రేపింది. పులి కదలికలను అటవీ అధికారులు విహెచ్ఎఫ్ ఆధారంగా గుర్తించారు. లాట్ లాంగ్ ద్వారా వ్యాఘ్ర గమనాన్ని గుర్తిస్తున్నారు.దారపల్లి పరిసర ప్రాంతాలన్నీ ఎత్తైన కొండలు దట్టమైన అడుగుతో ఉండడంతో డ్రోన్ కెమెరా ద్వారా బెంగాల్ టైగర్ ను బంధించడం వీలు కావట్లేదు. పులి సంచారంతో అప్రమత్తమైన యంత్రాంగం, హుటాహుటిన దారపల్లి కి చేరుకుంది. ఆర్డీవో శ్రీధర్, తాసిల్దార్ సూర్యప్రభ ప్రజలను అప్రమత్తం చేసారు. అధికారులు పరిసర ప్రాంతాల్లో పర్యటిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. దారపల్లి సమీపంలో మార్గాల్లో రాకపోకలపై ఆంక్షలు విధించారు. బురద కోట కొండపై ఉన్న నాలుగు తండాలు గోకవరం పులి గోగుల మెట్టు చింత మూరుపేట గ్రామాలలో పర్యటిస్తూ ప్రజలకు జాగ్రత్తలు సూచనలు ఇచ్చారు. జలపాతానికి వెళ్లే మార్గాలను మూసివేసినట్లు ఏలేశ్వరం ఎఫ్ఆర్ఓ దుర్గా రాంప్రసాద్ ప్రకటించారు. ప్రజలు ఆందోళన చెందవద్దని సాధ్యమైనంత వరకు ఇళ్ళలోనే ఉండాలని ఎమ్మెల్యే సత్య ప్రభ సూచించారు.


# మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!



ఇటీవల కాలంలో మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి అనేక రకాల ప్రయత్నాలు చేస్తున్నాం. ముఖ్యంగా ఉదయం పూట టీ తాగే విషయంలో చాలామంది తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తేయాకుతో తయారుచేసిన టీ కి బదులు శంఖు పూల టీ, మందార పూల టీ, తులసి ఆకుల తో టీ, గ్రీన్ టీ, బ్లూ టీ, లెమన్ టీ ఇలా రకరకాల ప్రయోగాలు చేస్తున్నారు. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ప్రస్తుతం మనం మందార పూలతో తయారుచేసే టీ లో ఉండే ఆరోగ్య ప్రయోజనాలను గురించి తెలుసుకుందాం. మందార చెట్టు రకరకాల రంగులతో రకరకాల సైజులలో పూస్తుంది. మందార పువ్వులలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉంటాయి. మందార పువ్వులలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉండడంవల్ల ఇది మన శరీరంలో ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడానికి సహాయపడుతుంది. మందార పూల టీతో యవ్వనంగా మందార పూల టీ తాగితే మన చర్మం వృద్ధాప్య సంకేతాలను ఇది తగ్గిస్తుంది. శరీరాన్ని డిహైడ్రేడ్ కాకుండా మందార పూల టీ కాపాడుతుంది. మందార పూల టీని తాగడం వల్ల మన శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. బరువు కూడా తగ్గుతారు. ఇక మందార పూల టీని తయారు చేసే విధానానికి వచ్చినట్లయితే మందార పువ్వులను బాగా ఎండబెట్టి ఆ ఎండిన పూలను పక్కన పెట్టుకోవాలి. మందార పూల టీ తో బరువుకు చెక్ నీటిని బాగా మరగపెట్టి అందులో ఎండిన మందార పూలను వేసి మరిగించాలి. ఇక మందార పువ్వుల టీ ని తయారు చేయడానికి ఎండిన పువ్వులనైనా, తాజాగా ఉన్న పువ్వులనైనా వాడవచ్చు. ఈ పూల టీని తాగితే బరువు కూడా తగ్గుతారని ఎన్నో అధ్యాయాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనిని ఒక హెర్బల్ టీ గా చెప్తారు. ఈ టీతో అధిక రక్తపోటు సమస్య తగ్గుతుంది. సాయిరెడ్డిపై ప్రశ్నల వర్షం.. ఏ క్షణమైనా అరెస్ట్ ! 5 మందార పూల టీ తో డయాబెటిస్, బీపీ కంట్రోల్ మందార పూల టీతో శరీరంలో చెడు కొలెస్ట్రాల్ సమస్య తగ్గుతుంది. డయాబెటిస్, మూత్రపిండాలు, గొంతుకు సంబంధించిన వ్యాధులకు మందార పూల టీ ఎంతో బాగా పనిచేస్తుంది. ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలను చేకూర్చే మందార టీని తప్పనిసరిగా ట్రై చెయ్యండి. అనేక అనారోగ్య సమస్యల నుండి ఉపశమనం పొందండి.


# ఈ చిట్కాతో చంకల్లో చెమట, వాసనలకు చెక్

చంకల్లో చెమట పట్టడం అనేది చాలా సాధారణమైన విషయం. ఇది అందరికీ వస్తుంది. అయితే, కొందరికి ఇది ఎక్కువగా వస్తుంది.చంకల్లో చెమట, వాసన అనేది చాలా మందిని ఇబ్బంది పెట్టే సాధారణ సమస్య.దీని వల్ల అసౌకర్యంగా అనిపించవచ్చు. చంకల్లో చెమట పట్టడానికి అనేక కారణాలు ఉన్నాయి. వాటి గురించి తెలుసుకుందాం. చంకల్లో చెమట పట్టడానికి కారణాలు: శరీరం వేడెక్కినప్పుడు, చెమట గ్రంథులు చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఇది శరీరాన్ని చల్లబరచడానికి సహాయపడుతుంది.వేడి వాతావరణం, వ్యాయామం, లేదా జ్వరం వంటి కారణాల వల్ల శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పుడు చెమట ఎక్కువగా వస్తుంది.ఒత్తిడి, ఆందోళన, లేదా భయం వంటి భావోద్వేగాలు కూడా చెమటను పెంచుతాయి.ఈ సమయంలో, అడ్రినలిన్ హార్మోన్ విడుదల అవుతుంది, ఇది చెమట గ్రంథులను ప్రేరేపిస్తుంది.గర్భధారణ, రుతుక్రమం, లేదా మెనోపాజ్ సమయంలో హార్మోన్ల మార్పుల వల్ల కూడా చెమట ఎక్కువగా వస్తుంది. మన శరీరంలో రెండు రకాల చెమట గ్రంథులు ఉంటాయి. ఎక్రైన్ మరియు అపోక్రైన్. ఎక్రైన్ గ్రంథులు శరీరం అంతటా ఉంటాయి మరియు నీటితో కూడిన చెమటను ఉత్పత్తి చేస్తాయి. అపోక్రైన్ గ్రంథులు చంకలు, గజ్జలు మరియు ఇతర శరీర భాగాలలో ఉంటాయి మరియు ప్రోటీన్లు మరియు కొవ్వులతో కూడిన చెమటను ఉత్పత్తి చేస్తాయి. ఈ చెమట బ్యాక్టీరియాతో కలిసినప్పుడు దుర్వాసన వస్తుంది. సరైన పరిశుభ్రత పాటించకపోవడం వల్ల చంకల్లో బ్యాక్టీరియా పెరిగి దుర్వాసన వస్తుంది. కొన్ని రకాల ఆహారాలు, ఉదాహరణకు ఉల్లిపాయలు, వెల్లుల్లి మరియు కారంగా ఉండే ఆహారాలు, చెమట వాసనను పెంచుతాయి.ఒత్తిడి మరియు ఆందోళన వల్ల కూడా చెమట ఎక్కువగా వస్తుంది, ఇది దుర్వాసనకు దారితీస్తుంది.కొన్ని వైద్య పరిస్థితులు, ఉదాహరణకు హైపర్ హైడ్రోసిస్ (అధిక చెమట), మధుమేహం మరియు థైరాయిడ్ సమస్యలు, చెమట మరియు దుర్వాసనకు కారణమవుతాయి. చంకల్లో చెమట, వాసనను తగ్గించడానికి కొన్ని చిట్కాలు: రోజూ కనీసం ఒకసారైనా స్నానం చేయడం చాలా ముఖ్యం.యాంటీపెర్స్పిరెంట్ చెమటను తగ్గిస్తుంది మరియు దుర్వాసనను నివారిస్తుంది.కాటన్ దుస్తులు చెమటను పీల్చుకుని చర్మాన్ని పొడిగా ఉంచుతాయి. ఉల్లిపాయలు, వెల్లుల్లి మరియు కారంగా ఉండే ఆహారాలను తగ్గించండి.యోగా, ధ్యానం లేదా ఇతర విశ్రాంతి పద్ధతులను ప్రయత్నించండి.మీకు అధిక చెమట లేదా దుర్వాసన ఉంటే, వైద్యుడిని సంప్రదించండి.



# హెన్నా వాడుతున్నారా ? నల్లని మెరిసే జుట్టు కావాలంటే ఇవి చేర్చండి!

జుట్టు సంరక్షణలో హెన్నా (మెహందీ) అనేది ఒక పురాతన , శక్తివంతమైన సహజ ఔషధం. ఇది జుట్టుకు అద్భుతమైన రంగును ఇవ్వడమే కాకుండా, జుట్టు ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. హెన్నా సహజంగా ఎరుపు-గోధుమ రంగును కలిగి ఉంటుంది. అయితే, కొన్ని సహజ పదార్థాలను కలిపితే, మీరు మీ జుట్టుకు కావలసిన నలుపు రంగును పొందవచ్చు. అంతేకాకుండా, ఈ సహజ హెన్నా ప్యాక్ మీ జుట్టుకు అదనపు మెరుపును కూడా అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజ మైన హెన్నాను ఉపయోగించడం మీ జుట్టు ఆరోగ్యానికి ఎల్లప్పుడూ ఉత్తమమైనది. నలుపు , మెరిసే జుట్టును సహజంగా పొందడానికి హెన్నా హెయిర్ ప్యాక్‌లో కలపాల్సిన ముఖ్యమైన పదార్థాల గురించి తెలుసుకుందాం.. ఉసిరికాయ (ఆమ్లా): ఉసిరి య జుట్టు సంరక్షణలో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది విటమిన్ సి మరియు యాంటీఆక్సిడెంట్లతో సమృద్ధిగా ఉంటుంది. ఉసిరికాయ జుట్టును నల్లగా చేయడంలో చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. హెన్నాలో ఉసిరికాయ పొడిని కలపడం వల్ల, జుట్టు యొక్క సహజ నలుపు రంగు మరింత మెరుగుపడుతుంది. అంతేకాకుండా, ఉసిరికాయ జుట్టు కుదుళ్లను బలోపేతం చేస్తుంది, జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది మరియు చుండ్రును తగ్గిస్తుంది. ఉసిరికాయ జుట్టుకు సహజమైన కండిషనర్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టును మృదువుగా మరియు మెరిసేలా చేస్తుంది. ఇండిగో పొడి అనేది నలుపు రంగును అందించే మరొక సహజ పదార్థం. హెన్నా ఎరుపు-గోధుమ రంగును ఇస్తే, ఇండిగో పొడి నీలి రంగును అందిస్తుంది. హెన్నా , ఇండిగో పొడిని కలిపి ఉపయోగించడం ద్వారా, మీరు మీ జుట్టుకు కావలసిన ముదురు నలుపు



రంగును పొందవచ్చు. ఇండిగో పొడి జుట్టును రంగు వేయడమే కాకుండా, జుట్టును మృదువుగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు యొక్క ఆకృతిని మెరుగుపరుస్తుంది మరియు జుట్టు చిట్లడాన్ని తగ్గిస్తుంది. కాఫీ పొడి: కాఫీ పొడి సహజంగా జుట్టుకు గోధుమ లేదా ముదురు గోధుమ రంగును ఇవ్వడానికి ఉపయోగిస్తారు. హెన్నాలో కాఫీ పొడిని కలపడం వల్ల, హెన్నా యొక్క ఎరుపు రంగు తటస్థీకరించబడుతుంది . జుట్టుకు సహజమైన నలుపు రంగు వస్తుంది. కాఫీ పొడి జుట్టును మృదువుగా, మెరిసేలా చేయడానికి కూడా సహాయపడుతుంది. ఇది జుట్టు కుదుళ్లను ఉత్తేజపరుస్తుంది . జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా, కాఫీ పొడి జుట్టుకు ఒక ప్రత్యేకమైన సువాసనను అందిస్తుంది. టీ పొడి కషాయం (టీ డికాక్షన్): టీ పొడి కషాయం హెన్నా ప్యాక్ కోసం ఒక ముఖ్యమైన ద్రవ ఆధారం. సాధారణ నీటికి బదులుగా టీ పొడి కషాయాన్ని ఉపయోగించడం వల్ల, హెన్నా యొక్క రంగు విడుదల మరింత మెరుగుపడుతుంది . నలుపు రంగు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. టీ పొడి కషాయం జుట్టును నల్లగా చేయడమే కాకుండా, జుట్టుకు ఒక సహజమైన మెరుపును కూడా అందిస్తుంది. ఇది చుండ్రును తగ్గించడానికి మరియు, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. స్ట్రాంగ్ టీ డికాక్షన్ కోసం బ్లాక్ టీ లేదా కాఫీ టీ పొడిని ఉపయోగించవచ్చు. ఖీవఇనీఎఎవనిటవట ఈనీతీ జనీబీ "మందార పూల టీ తాగితే మీ ఆరోగ్యంలో జరిగేవి అద్భుతాలే.. ట్రై చెయ్యండి!" నిమ్మరసం: నిమ్మరసం హెన్నా ప్యాక్‌లో ఒక ముఖ్యమైన పదార్థం. ఇది హెన్నా యొక్క రంగు విడుదలను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. నిమ్మరసంలోని సిట్రిక్ యాసిడ్ హెన్నా ఆకుల నుండి రంగును సమర్థవంతంగా విడుదల చేస్తుంది, ఇది జుట్టుకు మరింత ప్రకాశవంతమైన రంగును అందిస్తుంది. అంతేకాకుండా, నిమ్మరసం చుండ్రును తగ్గించడానికి, జుట్టు కుదుళ్లను శుభ్రపరచడానికి కూడా సహాయపడుతుంది. నిమ్మరసం సహజమైన బ్లీచింగ్ ఏజెంట్‌గా కూడా పనిచేస్తుంది, ఇది జుట్టుకు సహజమైన మెరుపును అందిస్తుంది. అయితే, నిమ్మరసం సున్నితమైన చర్మం కలిగిన వారికి చికాకు కలిగించవచ్చు, కాబట్టి కొద్ది మొత్తంలో మాత్రమే ఉపయోగించండి. హెన్నా హెయిర్ ప్యాక్ తయారీ విధానం: ఒక ఇనుప పాత్రలో హెన్నా పొడిని తీసుకోండి. మీకు జుట్టు పొడవును బట్టి హెన్నా పొడి మొత్తాన్ని నిర్ణయించుకోండి. అందులో ఉసిరికాయ పొడి, ఇండిగో పొడి, కాఫీ పొడిని కలపండి. మీరు ఎంత నలుపు రంగును కోరుకుంటున్నారో దాని ప్రకారం ఈ పొడుల మోతాదును సర్దుబాటు చేసుకోవచ్చు. ముదురు నలుపు కోసం ఇండిగో పొడిని ఎక్కువ మొత్తంలో ఉపయోగించండి. టీ పొడి కషాయాన్ని వేడి చేసి, కొద్దిగా చల్లారనివ్వండి. వేడి టీ కషాయాన్ని పొడి మిశ్రమంలో కొద్ది కొద్దిగా కలుపుతూ ఉండలు లేకుండా పేస్ట్‌లా తయారు చేసుకోండి. చివరగా, కొద్దిగా నిమ్మరసం కలపండి. ఈ మిశ్రమాన్ని రాత్రంతా లేదా కనీసం 8 గంటలు నానబెట్టండి. నానబెట్టడం వల్ల పదార్థాలన్నీ కలిసి హెన్నా రంగు బాగా విడుదల అవుతుంది. హెన్నా హెయిర్ ప్యాక్ ను ఎలా ఉపయోగించాలి: హెన్నా ప్యాక్‌ను జుట్టుకు అప్లై చేసే ముందు మీ జుట్టును శుభ్రం చేసుకోండి. నూనె లేదా క్రీమ్ లేకుండా జుట్టు పొడిగా ఉండాలి. చేతులకు గ్లోవ్స్ వేసుకొని, బ్రష్ లేదా చేతితో హెన్నా పేస్ట్‌ను జుట్టు కుదుళ్ల నుండి చివర్ల వరకు బాగా పట్టించండి. జుట్టు మొత్తానికి సమానంగా అప్లై చేయాలి. హెన్నా ప్యాక్‌ను కనీసం 2-3 గంటలు జుట్టుపై ఆరనివ్వండి. మీరు రంగును బట్టి సమయాన్ని పెంచుకోవచ్చు లేదా తగ్గించుకోవచ్చు. గోరువెచ్చని నీటితో హెన్నాను శుభ్రం చేసుకోండి. షాంపూ ఉపయోగించకుండా నీటితో మాత్రమే కడగాలి. హెన్నా రంగు పూర్తిగా జుట్టుకు పట్టడానికి 24 గంటలు పడుతుంది, కాబట్టి మరుసటి రోజు షాంపూతో తలస్నానం చేయవచ్చు. ఈ సహజ పదార్థాలను ఉపయోగించి తయారుచేసిన హెన్నా హెయిర్ ప్యాక్ మీ జుట్టుకు సహజమైన నలుపు రంగును , మెరుపును అందిస్తుంది. రసాయనాలతో నిండిన డైలను ఉపయోగించడం కంటే, సహజమైన ఈ పద్ధతిని ప్రయత్నించడం మీ జుట్టు ఆరోగ్యానికి, అందానికి చాలా మంచిది.

# చర్మ సౌందర్యాన్ని పెంచే కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలివే!


యవ్వనంగా ఉండాలని, అందంగా కనిపించాలని ఎవరు మాత్రం కోరుకోరు. ప్రతి ఒక్కరు చర్మ సౌందర్యంతో అందంగా ఉండాలని కోరుకుంటారు. అటువంటివారు చర్మ సౌందర్యానికి ఎటువంటి ఆహారాలు తీసుకోవాలో తెలుసుకోవాలి. మన చర్మం నివారింపును సంతరించుకోవాలంటే యవ్వనంగా కనిపించాలంటే చక్కని మెరుపును సొంతం చేసుకోవాలంటే కొల్లాజెన్ ఎంతో అవసరం. కొల్లాజెన్ పుష్కలంగా ఉండే ఆహారాలు ఇది మన చర్మాన్ని వృద్ధాప్యం రాకుండా కాపాడుతుంది. వృద్ధాప్యం రాకుండా అనేక సౌందర్య సాధనాలను మనం ఉపయోగిస్తాం కానీ వాటికంటే సమతుల్యమైన ఆహారం, కొల్లాజెన్ పోషకాలతో ఉన్న ఆహారం తీసుకోవడం ఎంతో మంచిది. అటువంటి ఆహారాలలో కొన్ని ఆహారాలను మనం తెలుసుకుందాం. అవకాడో అవకాడో పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్ ఈ పుష్కలంగా ఉంటాయి. అధిక సల్ఫర్, జింక్ కూడా ఉంటాయి. ఇది కొల్లాజన్ విచ్ఛిన్నతను నివారించడంలో సహాయపడుతుంది మన స్కిన్ టోన్ ను నిర్వహిస్తుంది ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. డ్రై ఫ్రూట్స్ బాదంపప్పు, వాల్నట్, జీడిపప్పు,




అవిసె గింజలు, ఫ్రీ రాడికల్స్ తో పోరాడడానికి, కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో దోహదం చేస్తాయి. వీటిని నిత్యం మనం ఆహారంలో భాగంగా చేసుకుంటే చర్మం ముడతలు రాకుండా ఉంటుంది. ఆకుకూరలు, బ్రోకలీ బచ్చలి కూర బ్రోకలీ వంటి క్లోరోఫిల్ అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం వల్ల కొల్లాజెన్ స్థాయిలు పెరుగుతాయి. ఇవి చర్మం యొక్క స్థితిస్థాపకతను పెంచి ముడతలను నివారిస్తాయి. సిట్రస్ పండ్లు నిమ్మ, నారింజ, ద్రాక్ష వంటి సిట్రస్ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది ప్రో కొల్లాజెన్ ఉత్పత్తికి ఎంతగానో సహాయం చేస్తుంది. ఇది కొల్లాజెన్ గ్రహించే శరీర సామర్థ్యాన్ని మరింత పెంచుతుంది. టమాటాలు, గుడ్లు టమాటాలలో కూడా విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది మన చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి కాపాడుతుంది. కొల్లాజన్ ఉత్పత్తికి ప్రోత్సాహాన్ని అందించి రక్షిస్తుంది. అంతేకాదు కోడిగుడ్లలో కూడా సల్ఫర్, ప్రోలిన్ అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తికి మద్దతునిస్తాయి. మన చర్మ ఆరోగ్యాన్ని రక్షించడానికి దోహదం చేస్తాయి.


# స్పోర్ట్స్ న్యూస్

## అక్షర్ పటేల్‌కు క్షమాపణలు చెప్పిన సూర్య కుమార్..



స్వదేశంలో టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా భారత్ నిలిచిన సంగతి తెలిసిందే. అలానే వరుసగా రెండోసారి, మొత్తంగా మూడోసారి పొట్టి ప్రపంచ కప్‌ను ముద్దాడిన ఏకైక జట్టుగా రికార్డు సృష్టించింది. ఇది ఇలాఉంటే తాజాగా టీ20 టీమిండియా వైస్ కెప్టెన్ అక్షర్ పటేల్‌కు కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ క్షమాపణలు చెప్పాడు. మరి.. అక్షర్‌కు సూర్య ఎందుకు సారీ చెప్పాడు?. ఆ వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం...టీ20 ప్రపంచ కప్2026 టోర్నీ లీగ్ దశలో టీమిండియా అమెరికా, నమీబియా, పాకిస్థాన్, నెదర్లాండ్స్ జట్లను ఓడించింది. అయితే సూపర్-8 దశలో తొలి మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో మాత్రం 76 పరుగుల భారీ తేడాతో ఘోరంగా ఓడిపోయింది. టీ20 ప్రపంచ కప్?లోనే భారత్‌కు ఇది దారుణమైన ఓటమి. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో అక్షర్ పటేల్ స్థానంలో వాషింగ్టన్ సుందర్ ను ఆడించారు. దీనిపై క్రీడా వర్గాల నుంచి విమర్శలు వ్యక్తమయ్యాయి. ఈ విషయంపై సూర్యకుమార్ యాదవ్ తాజాగా స్పందించాడు.'అక్షర్ పటేల్ ఆరోజు చాలా చాలా కోపంగా ఉన్నాడు. అతడి స్థానంలో ఏ ఆటగాడు ఉన్నా అలాగే ప్రవర్తిస్తారు. అతడొక అనుభవజ్ఞుడైన ప్లేయర్. ఐపీఎల్‌లో ఓ జట్టు కెప్టెన్‌గానూ వ్యవహరిస్తున్నాడు. నా వల్లే తప్పు జరిగిందని, నన్ను క్షమించమని అక్షర్‌ను కోరాను. జట్టు ప్రయోజనాల దృష్ట్యానే నిర్ణయం తీసుకున్నానని అతడికి వివరించాను. కానీ అతడి కోపం చల్లారలేదు. మరుసటి రోజు వరకు కూడా అతడు నాపై కోపంగానే ఉన్నాడు' అని సూర్య కుమార్ చెప్పుకొచ్చాడు.ఇక ఈ టోర్నీలో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ ఎనిమిది మ్యాచ్‌లు ఆడి 11 వికెట్లు తీశాడు. ముఖ్యంగా న్యూజిలాండ్‌తో ఫైనల్లో కేవలం 27 పరుగులే ఇచ్చి మూడు వికెట్లు సాధించి.. భారత జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. సెమీ ఫైనల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో బుమ్రా బౌలింగ్‌తో పాటు అక్షర్ పట్టిన అద్భుతమైన క్యాచ్‌ల వల్లే ఉత్కంఠ పోరులో టీమిండియాకు విజయం సాధ్యమైంది.

## 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' సంజు కాదు.. డివిలియర్స్ ఇంట్రస్టింగ్ కామెంట్స్



స్పోర్ట్స్ డెస్క్: టీ20 ప్రపంచకప్2026ను భారత జట్టు సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. అహ్మదాబాద్ వేదికగా జరిగిన ఫైనల్‌లో న్యూజిలాండ్‌ను 96 పరుగుల తేడాతో ఓడించి టీమిండియా వరుసగా రెండోసారి పొట్టి ప్రపంచకప్ కైవసం చేసుకుంది. ఈ చరిత్రాత్మక విజయంలో వికెట్ కీపర్, బ్యాటర్ సంజు శాంసన్ కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. అందుకే శాంసన్‌ను ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్'గా ఎంపిక చేసింది. అయితే అవార్డు సంజుకు ప్రకటించడంపై సౌతాఫ్రికా మాజీ కెప్టెన్ ఏబీ డివిలియర్స్‌కీలక వ్యాఖ్యలు చేశాడు. పూర్తి వివరాల్లోకి వెళ్తే...తాజాగా ఏబీ డివిలియర్స్ తన యూట్యూబ్ ఛానల్‌లో టీ20 ప్రపంచ కప్2026పై రివ్యూ ఇచ్చాడు. ఈ క్రమంలో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్(ఖూఓ) గురించి కూడా ప్రస్తావించాడు. 'సంజు శాంసన్, బుమ్రాలో ఎవరు ప్లేయర్ ఆఫ్‌ది టోర్నీ అన్నది నిర్ణయించడం చాలా కష్టం. ఈ టోర్నమెంట్ లో బుమ్రా అత్యధిక వికెట్లు తీశాడు. కాబట్టి అతడు కూడా ఈ అవార్డు రేసులో ఉన్నాడు. కానీ నా వరకు అయితే బుమ్రాకే ఆ అవార్డు ఇవ్వాల్సింది. ఎందుకంటే అతడు వేసిన కొన్ని కీలకమైన స్పెల్‌ల కారణంగానే భారత్ ఛాంపియన్‌గా నిలిచింది. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్, న్యూజిలాండ్‌తో జరిగిన ఫైనల్లో బుమ్రా బౌలింగ్ నిజంగా అద్భుతం. అతడొక్కడే వేరే గ్రహంలో ఉన్నట్లు బౌలింగ్ చేశాడు. టీమిండియాకు అతడొక విలువైన ఆస్తి' అని డివిలియర్స్ పేర్కొన్నాడు.టీ20 ప్రపంచ కప్2026లో బుమ్రా సంచలన ప్రదర్శన కనబరిచాడు. ఇంగ్లండ్‌తో జరిగిన సెమీఫైనల్‌లో బుమ్రా తన అద్భుత బౌలింగ్‌తో మ్యాచ్ స్వరూపాన్నే మార్చేసిన సంగతి అందరికి తెలుసు. కివీస్‌తో జరిగిన ఫైనల్లోనూ బుమ్రా బంతితో మ్యాజిక్ చేశాడు. 4 వికెట్లు పడగొట్టి టీమిండియా విజయంలో తన వంతు పాత్ర పోషించాడు. మొత్తంగా ఈ టోర్నీలో 8 ఇన్నింగ్స్‌ల్లో 14 వికెట్లు పడగొట్టి వరుణ్ చక్రవర్తితో కలిసి సంయుక్తంగా టాప్ వికెట్ టేకర్‌గా బుమ్రా నిలిచాడు.

## ఐపీఎల్2026 ప్రారంభానికి ముందు ధోనికి భారీ ఊరట



స్పోర్ట్స్ డెస్క్: ఇండియన్ ప్రీమియర్ లీగ్(ఐపీఎల్2026) మార్చి 28 నుంచి ప్రారంభం కానుంది. తొలి మ్యాచ్ బెంగళూరు, హైదరాబాద్ జట్ల మధ్య జరగనుంది. ఇక ఐపీఎల్2026 ప్రారంభానికి ముందు టీమిండియా మాజీ కెప్టెన్, చెన్నై సూపర్ కింగ్స్ స్టార్ ఎంఎస్ ధోనికి భారీ ఊరట లభించింది. క్రికెట్‌కు సంబంధించి పరస్పర విరుద్ధ ప్రయోజనాల నిబంధనను ధోని ఉల్లంఘిస్తున్నాడంటూ దాఖలైన ఫిర్యాదును బీసీసీఐ ఎథిక్స్ అధికారి అరుణ్ మిశ్రా కొట్టేశారు.చెన్నై సూపర్ కింగ్స్ ఆటగాడిగా ఉంటూనే.. ఓ క్రికెట్ అకాడమీతో అనుబంధం కొనసాగిస్తున్నాడని 2024లో ధోనిపై ఫిర్యాదు దాఖలైంది. అయితే ధోని ఆ క్రికెట్ అకాడమీతో 2017లో ఒప్పందం చేసుకున్నాడు. కానీ, బీసీసీఐ పరస్పర విరుద్ధ ప్రయోజనాల నిబంధన 2018 సెప్టెంబర్ నుంచి అమల్లోకి వచ్చింది. దీంతో ధోని బీసీసీఐ నిబంధనను ఉల్లంఘించినట్లు కాదని జస్టిస్ అరుణ్ మిశ్రా అభిప్రాయపడ్డారు. అలాగే ధోని క్రికెట్ పరిపాలనలో ఎటువంటి నిర్ణయాలు తీసుకునే పదవిలో కూడా లేదని ఆయన స్పష్టం చేశారు. అతడు ఐపీఎల్‌లో కేవలం ఆటగాడిగానే కొనసాగుతున్నాడని తెలిపారు.క్రికెట్ అకాడమీలను కలిగిఉండటం, వాటితో ఒప్పందాలు చేసుకోవడం బీసీసీఐ నిబంధనల ప్రకారం నేరమేమీ కాదని మిశ్రా అభిప్రాయ పడ్డారు. ఫిర్యాదుదారుడు... ధోనితో తనకున్న వ్యక్తిగత, వాణిజ్య వివాదం కారణంగానే ఈ ఫిర్యాదు చేసినట్లుగా కనిపిస్తోందన్నారు. అలాగే ఈ కేసులో ధోని ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆధారాలు లేకపోవడంతో ఫిర్యాదును కొట్టివేస్తున్నామని జస్టిస్ అరుణ్ మిశ్రా పేర్కొన్నారు.

## ఆయనే నా రియల్ హీరో.. శివమ్ దూబే ఎమోషనల్ పోస్ట్



ముంబై: ఇటీవల జరిగిన టి-20 ప్రపంచకప్ భారత్‌కి దక్కింది. ఈ టర్నోంట్ ఒకొక్క మ్యాచ్‌లో ఒకో ఆటగాడు హీరోగా నిలిచి భారత్‌కు విజయానికి బాటలు వేశారు. అందులో శివమ్ దూబె ఒకరడు. కీలకమైన సమయాల్లో జట్టుకు దూబె అండగా నిలిచాడు. అయితే ప్రపంచకప్ గెలిచిన తర్వాత దూబే తన ఇంటకి వెళ్లాడు. ప్రపంచకప్ గెలిచిక జట్టు సభ్యులకు ఇచ్చిన మెడల్‌ని తన తండ్రి మెడలో వేశాడు. దీంతో ఆ తండ్రి పట్టరాని ఆనందంతో మురిసిపోయారు. దీనికి సంబంధించిన ఫోటోను దూబే సోషల్‌మీడియాలో పోస్ట్ చేశాడు. తన తండ్రే తనకు రియల్ హీరో అని దూబే రాసుకొచ్చాడు. నెటిజన్లు ఈ పోస్ట్‌పై లైక్‌ల వర్షం కురిపిస్తున్నారు. కామెంట్లలో దేబెను అభినందిస్తున్నారు.

## మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు.. వెస్టిండీస్ క్రికెటర్‌కు భారీ షాక్




స్పోర్ట్స్ డెస్క్: క్రికెట్ ప్రపంచంలో తరచూ మ్యాచ్ ఫిక్సింగ్‌కు సంబంధించిన వార్తలు కలకలం సృష్టిస్తుంటాయి. ఇప్పటికే చాలా మంది క్రికెటర్లు మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడగా.. కొందరు ఆరోపణలు ఎదుర్కొన్నారు. అలాంటి వారిపై అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ చర్యలు తీసుకుంటున్న సంగతి తెలిసిందే. తాజాగా వెస్టిండీస్ క్రికెటర్, కోల్‌కతా నైట్ రైడర్స్ మాజీ ప్లేయర్ జేవన్ సీర్లెస్‌పై కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు వచ్చాయి.ఈ నేపథ్యంలో జేవన్ సీర్లెస్‌కు ఐసీసీ భారీ షాకిచ్చింది. మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు కారణంగా అతడిపై సస్పెన్షన్ వేటు వేసింది. ఇతడితో మరో ఇద్దరిపై కూడా సస్పెన్షన్ వేటు పడింది. 2023-24కు సీజన్ సమయంలో బార్బడోస్‌లో జరిగిన బీమ్10 లీగ్‌లో సీర్లెస్ ఫిక్సింగ్‌కు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. క్రికెట్ వెస్టిండీస ఐసీసీ అవినీతి నిరోధక కోడ్‌లోని ఐదు నిబంధనలను సీర్లెస్ ఉల్లంఘించినట్లు ఐసీసీ గుర్తించింది. మ్యాచ్ ఫలితాలను ప్రభావితం చేసేలా జేవన్ వ్యవహరించినట్లు ఐసీసీ విచారణలో వెల్లడైంది.జేవన్ సీర్లెస్‌తో పాటు టైటాన్స్ జట్టు యజమాని చిత్రంజన్ రాథోడ్, అధికారి ట్రెవాన్ గ్రిఫిత్‌పై కూడా తాత్కాలిక నిషేదం పడింది. సీర్లెస్‌పై అత్యధికంగా నాలుగు అభియోగ పత్రాలు నమోదు కాగా, చిత్రంజన్‌పై మూడు, గ్రిఫిత్‌పై ఒక చార్జ్ నమోదైంది. అయితే తమపై వచ్చిన ఆరోపణలపై అధికారికంగా స్పందించడానికి వీరి ముగ్గురికి 14 రోజుల సమయం ఉందని ఐసీసీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదే బీమ్ టీ10 లీగ్ అమెరికా క్రికెటర్ ఆరోన్ జోన్స్‌పై కూడా మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలు రావడంతో ఐసీసీ సస్పెన్షన్ విధించింది. దీంతో అతడు ఇటీవల జరిగిన టీ20 ప్రపంచకప్2026కు దూరమయ్యాడు.

## జాతీయ జెండాను చుట్టుకుని ప్రియురాలితో రొమాన్స్.. చిక్కుల్లో టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా

టీ20 ప్రపంచకప్ 2026 గ్రాండ్ విక్టరీ తర్వాత సంబరాల్లో మునిగిపోయిన టీమిండియా స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా ఇప్పుడు చట్టపరమైన సమస్యలను చిక్కుకున్నాడు. అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో న్యూజిలాండ్‌పై భారత్ చారిత్రాత్మక విజయం సాధించిన విషయం తెలిసిందే. భారత్ జట్టు మూడోసారి టీ20 ప్రపంచకప్‌ను ముద్దాడిన వేళ మైదానంలో హార్దిక్ చేసిన కొన్ని పనులు ఈ వివాదానికి దారితీశాయి. మ్యాచ్ అనంతరం హార్దిక్ పాండ్యా తన భుజాలపై జాతీయ జెండాను చుట్టుకుని మైదానమంతా పరుగెత్తుతూ సందడి చేశారు. అయితే ఆ తర్వాత తన ప్రియురాలు మహికా శర్మతో కలిసి పోడియంపై పడుకుని వేడుకలు చేసుకున్న సమయంలో కూడా జాతీయ జెండాను శరీరంపైనే ఉంచుకోవడంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి.అయితే ఈ విషయంపై పుణేకు చెందిన న్యాయవాది వాజిద్ ఖాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పుణేలోని శివాజీ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఆయన సమర్పించిన ఫిర్యాదులో 1971 జాతీయ గౌరవ అవమానాల నిరోధక చట్టం కింద హార్దిక్ ప్రవర్తన జాతీయ పతాకాన్ని అవమానించడమేనని పేర్కొన్నారు. జెండాను ఒంటికి చుట్టుకుని పడుకోవడం, ఆ స్థితిలో అసభ్యంగా ప్రవర్తించడం మువ్వన్నెల జెండా గౌరవాన్ని తగ్గించేలా ఉందని వాజిద్ తన పిటిషన్‌లో ఆరోపించారు. ప్రస్తుతం ఈ ఫిర్యాదుపై పోలీసులు ప్రాథమిక విచారణ జరుపుతున్నారు. సోషల్ మీడియాలో సైతం ఈ ఘటనపై మిశ్రమ స్పందన వచ్చింది. కొందరు పాండ్యాకు మద్దతుగా నిలుస్తుండగా, మరికొందరు దేశానికి ప్రాతినిధ్యం వహించే ఆటగాళ్లు జాతీయ చిహ్నాల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.






# నటుడిగా అదే అతి పెద్ద గుర్తింపు!



తెలుగు సినీ పరిశ్రమలో తన ప్రత్యేకమైన నటనతో చిరస్మరణీయ స్థానాన్ని సంపాదించిన నటకిరీటి రాజేంద్ర ప్రసాద్ ఇప్పుడు మరో అరుదైన గౌరవాన్ని అందుకున్నారు. భారత కల్చరల్ అకాడమీ, తెలుగు ఫిల్మ్ టెలివిజన్ వెల్ఫేర్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కత్తి కాంతారావు జాతీయ పురస్కారం– 2025 కార్యక్రమంలో ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును ఆయనకు ప్రదానం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సినీ, సాంస్కృతిక రంగాల ప్రముఖులు పాల్గొని రాజేంద్ర ప్రసాద్‌కు అభినందనలు తెలిపారు. 5 తరాల హీరోలతో కలిసి పని చేసే అదృష్టం అవార్డు స్వీకరించిన తర్వాత మాట్లాడిన రాజేంద్ర ప్రసాద్ నటుడిగా తన సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకున్నారు. ఇండస్ట్రీలో నటుడిగా దాదాపు 48 ఏళ్ల ప్రయాణం సాగిందని, ఈ కాలంలో ఐదు తరాల హీరోలతో కలిసి పని చేసే అరుదైన అవకాశాన్ని పొందినట్లు చెప్పారు. తన కెరీర్‌లో అనుభవించిన ప్రతి క్షణం ఎంతో అమూల్యమని, ప్రేక్షకుల ప్రేమే తనను ఇంత దూరం తీసుకువచ్చిందని ఆయన పేర్కొన్నారు. ఎన్టీఆర్, ఏఎన్నార్ కళ్లు.. కాంతారావు తిలకం తెలుగు సినిమా చరిత్రలో గొప్ప స్థానాన్ని సంపాదించిన మహానటులు ఎన్టీఆర్, ఏఎన్నార్ గురించి కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. టాలీవుడ్‌కు వారు రెండు కళ్లు లాంటి వారని చెప్పిన రాజేంద్ర ప్రసాద్, కత్తి కాంతారావు టాలీవుడ్ కు తిలకంలా నిలిచారని చెప్పారు. వారి డెడికేషన్, కృషి తర్వాతి తరాలకు మార్గదర్శకమని ఆయన అభిప్రాయపడ్డారు. నారదుడు అంటే ఇప్పటికీ ఆయనే గుర్తొస్తారు ప్రత్యేకంగా కత్తి కాంతారావు నటనను గుర్తుచేసుకుంటూ ఆయన పలువురు పాత్రల్లో చూపిన ప్రతిభను కొనియాడారు. ముఖ్యంగా లవకుశ సినిమాలో లక్ష్మణుడిగా ఆయన చూపిన నటన ఇప్పటికీ ప్రేక్షకుల మనసుల్లో సుస్థిరంగా నిలిచిపోయిందని అన్నారు. అలాగే నారదుడి పాత్ర అంటే ఇప్పటికీ చాలామందికి కాంతారావే గుర్తుకు వస్తారని ఆయన వ్యాఖ్యానించారు. నాకు ఆ అర్హత ఉంది ఇక తన కెరీర్ గురించి మాట్లాడుతూ, గత నాలుగు దశాబ్దాలుగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగు ప్రేక్షకులు తన సినిమాలను చూసి కొంతసేపైనా జీవితంలోని కష్టాలను మర్చిపోతే, అదే తనకు నటుడిగా లభించిన అతిపెద్ద గుర్తింపని రాజేంద్ర ప్రసాద్ ఎమోషనల్ గా చెప్పారు. ప్రేక్షకుల నవ్వులు, అభినందనలు తన ప్రయాణానికి అసలైన బలమని, ఇలాంటి పురస్కారాలు అందుకోవడం తనకు గౌరవంగా ఉందని, ప్రేక్షకుల ప్రేమతోనే తాను ఈ స్థాయికి చేరుకున్నానని రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ప్రేక్షకులు తన నటనలో ఆనందం కనుగొంటున్నంత కాలం తాను నటుడిగా కొనసాగుతానని, అలాంటి ప్రేమ ఉన్నప్పుడు ఇలాంటి పురస్కారాలు స్వీకరించే అర్హత నాకు ఉందని భావిస్తున్నానని ఆయన చెప్పడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# 100వ సినిమా... ఇంత సీక్రెట్ ఎందుకు?



టాలీవుడ్ సీనియర్ హీరోలు చిరంజీవి, బాలకృష్ణ ఎప్పుడో వందవ సినిమా మైలురాయిని దాటిన విషయం తెల్సిందే. ప్రస్తుతం నాగార్జున 100వ సినిమా మైలు రాయి వద్ద నిలబడ్డాడు. సాధారణంగా ఏ హీరోకు అయినా వందవ సినిమా అంటే చాలా ప్రత్యేకమైనది అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఆ సినిమా ప్రారంభం నుంచి షూటింగ్ జరుగుతున్న సమయంలో, విడుదల సమయంలో ఆ హీరోల అభిమానుల హడావుడి మామూలుగా ఉండదు. కానీ నాగార్జున వందవ సినిమా విషయంలో అంతా సైలెంట్ అన్నట్లుగా వ్యవహారం ఉంది. ఇప్పటి వరకు సినిమా గురించి ఎలాంటి ప్రకటన చేయలేదు. కానీ సినిమాకు సంబంధించిన వర్క్ మాత్రం స్పీడ్‌గా సాగుతోంది. సినిమాను కనీసం ప్రకటించకుండానే షూటింగ్ మొదలు పెట్టడం ఈ మధ్య కాలంలో చాలా అరుదుగా చూస్తూ ఉన్నాం. ఎందుకు నాగార్జున 100వ సినిమా విషయంలో ఇంత సీక్రెట్ అనేది చర్చనీయాంశంగా మారింది. అక్కినేని నాగార్జున 100వ సినిమా... అధికారికంగా నాగార్జున 100వ సినిమా గురించి ఎలాంటి ప్రకటన రాలేదు, మేకర్స్ నుంచి ఎలాంటి లీక్ లేదు. కానీ సినిమా షూటింగ్ ప్రారంభం అయింది అనే విషయంలో మాత్రం క్లారిటీ ఉంది. మీడియాకు అందుతున్న సమాచారం ప్రకారం నాగార్జున చాలా విభిన్నమైన గెటప్ లో కనిపించబోతున్నాడు. అంతే కాకుండా చాలా సర్‌ప్రైజింగ్ గెస్ట్ అప్పియరెన్స్ ఉంటాయని కూడా తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమా షూటింగ్ సగానికి పైగా పూర్తి చేశారనే వార్తలు వస్తున్నాయి. చాలా మంది దర్శకుల పేర్లను పరిశీలించిన తర్వాత చివరకు ఈ సినిమా కోసం తమిళ దర్శకుడు రా కార్తీక్ ను ఎంపిక చేయడం జరిగింది. ఆయన సైతం ఇప్పటి వరకు నాగార్జునతో సినిమా గురించి తెలుగు మీడియాతో స్పందించలేదు. కానీ ఇటీవల ఒక తమిళ మీడియాతో చేసిన చిట్ చాట్ సందర్భంగా కార్తీక్ తాను ప్రస్తుతం తెలుగు హీరో నాగార్జునతో సినిమా చేస్తున్నట్లు చెప్పుకొచ్చాడు. రా కార్తీక్ దర్శకత్వంలో నాగ్ 100వ సినిమా... తెలుగు మీడియాలో సినిమా గురించి కుప్పలు తెప్పలుగా కథనాలు వస్తున్నాయి. చాలా వరకు ఊహాగానాలు ప్రచురితం అవుతున్నాయి. ఇలాంటి సమయంలో దర్శకుడు కార్తీక్ తమిళ మీడియాతో మాట్లాడుతూ సినిమా గురించి చేసిన వ్యాఖ్యలు వైరల్ అవుతున్నాయి. తెలుగు మీడియాలో ఆ వ్యాఖ్యలకు ప్రాధాన్యత దక్కింది. గతంలో నాగార్జున కొన్ని సినిమాల్లో కనిపించి ప్రేక్షకులను అలరించిన స్టైలిష్ లుక్‌లో కనిపించబోతున్నట్లు ఆయన చెప్పుకొచ్చాడు. నాగార్జున లుక్ విషయంలో తీసుకున్నట్లు ఆయన చెప్పుకొచ్చాడట. నాగార్జున ఈ మధ్య కాలంలో చాలా యంగ్ అండ్ స్టైలిష్ లుక్ లో బయట కనిపించడం మనం చూశాం. కనుక అదే లుక్ తో ఇంకాస్త బెటర్‌మెంట్‌తో సినిమాలో కనిపించే అవకాశాలు ఉన్నాయి. నాగార్జున అభిమానులను ఊరించే విధంగా కార్తీక్ వ్యాఖ్యలు ఉన్నాయి. నాగార్జున, కార్తీక్ కాంబో మూవీ... నాగార్జున గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితాలను చవిచూడలేక పోయాయి. అందుకే ఈ సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా హైప్ క్రియేట్ కాకుండా జాగ్రత్త పడుతున్నారు. కానీ నాగార్జున వంటి సీనియర్ స్టార్ హీరో సినిమా, అది కూడా వందవ సినిమా కావడంతో హైప్ క్రియేట్ కాకుండా ఎలా ఉంటుంది అనేది కొందరి ప్రశ్న.


# ఓటీటీ స్ట్రీమింగ్ కి సిద్ధమైన కపుల్ ఫ్రెండ్లీ.. ఎప్పుడు ఎక్కడ చూడొచ్చంటే?

టాలీవుడ్ యంగ్ హీరో సంతోష్ శోభన్, అందాల భామ మానస వారణాసి జంటగా నటించిన క్యూట్ రొమాంటిక్ ఎంటర్టైనర్ 'కపుల్ ఫ్రెండ్లీ'. వాలంటైన్స్ డే కానుకగా థియేటర్లలోకి వచ్చి యువత మనసు గెలుచుకున్న ఈ సినిమా, ఇప్పుడు డిజిటల్ స్క్రీన్‌పై సందడి చేసేందుకు రెడీ అయిపోయింది. నెల ముందు బాక్సాఫీస్ వద్ద మంచి టాక్ తెచ్చుకున్న ఈ చిత్రం లో కపుల్స్ మధ్య ఉండే చిన్న చిన్న గొడవలు, వాళ్ళ ప్రేమను చాలా సహజంగా ఇందులో చూపించారు. మరి ఈ సినిమా ఎప్పుడు, ఎక్కడ స్ట్రీమింగ్ కానుందో తెలుసుకుందామా.. బాక్సాఫీస్ జర్నీ – ప్రభాస్ సపోర్ట్‌తో పికప్: ఈ సినిమా గతేడాది ఫిబ్రవరి 14న ఏమాత్రం అంచనాలు లేకుండా విడుదలైంది. మొదట్లో వసూళ్లు అంతంత మాత్రంగానే ఉన్నా, చిత్ర బృందం ఒక మాస్టర్ ప్లాన్ వేసింది. మన 'రెబల్ స్టార్' ప్రభాస్‌తో మూవీ టీమ్ ఒక స్పెషల్ ఇంటర్వ్యూ చేయించింది. ఇంకేముంది, ఆ ఇంటర్వ్యూ తర్వాత సినిమాకి మంచి బజ్ క్రియేట్ అయ్యి, కలెక్షన్లు మెల్లగా పుంజుకున్నాయి. అలా డీసెంట్ నంబర్లతో థియేట్రికల్ రన్‌ను ముగించుకున్న ఈ చిత్రం, ఇప్పుడు నెల తిరగకముందే ఓటీటీ ప్రియులను పలకరించేందుకు వచ్చేస్తోంది.



సిరీస్ లివే స్ట్రీమింగ్ ఎక్కడ? ఎప్పటి నుంచి?: ఈ రొమాంటిక్ కామెడీ డ్రామాను చూడాలనుకునే వారికి ఒక గుడ్ న్యూస్. మార్చి 13 (శుక్రవారం) నుంచి ఈ సినిమా ప్రముఖ ఓటీటీ సంస్థ 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో స్ట్రీమింగ్ కానుంది. కేవలం తెలుగులోనే కాకుండా తమిళ భాషలో కూడా అందుబాటులో ఉండటం విశేషం. వీకెండ్‌లో ప్రశాంతంగా కూర్చుని ఒక మంచి లవ్ స్టోరీ చూడాలనుకునే వారికి 'కపుల్ ఫ్రెండ్లీ' బెస్ట్ ఆప్షన్ అని చెప్పొచ్చు. కథా నేపథ్యం – పెళ్లికి ముందే సహజీవనం ఓటీటీలో రచ్చ రేపనున్న చిత్రాలు/ సిరీస్ లివే! సినిమా కథ విషయానికొస్తే.. నెల్లూరు కుర్రాడు శివ (సంతోష్ శోభన్) ఉద్యోగం కోసం చెన్నై వెళ్తాడు. అక్కడ జాబ్ దొరక్కపోవడంతో పార్ట్ టైమ్ బైక్ రైడర్‌గా పని చేస్తుంటాడు. ఇక ఈ క్రమంలోనే మిత్ర (మానస వారణాసి) పరిచయమవుతుంది. ఆమెది కూడా శివ లాంటి కథే, ఇంట్లో వాళ్లకు అబద్ధం చెప్పి సిటీలో బతికేస్తుంటుంది. ఇక అనుకోని పరిస్థితుల్లో వీరిద్దరూ ఒకే ఇంట్లో కలిసి ఉండాల్సి వస్తుంది. మరి పెళ్లి కాకుండానే కలిసి ఉన్న ఈ జంట జీవితం ఏ మలుపు తిరిగింది? వీరి ప్రేమ కథ సుఖాంతమైందా అనేది చాలా ఇంట్రెస్టింగ్‌గా, సరదాగా సాగుతుంది. ఇక సంతోష్ శోభన్ తన సహజమైన నటనతో ఎప్పుడూ ఆకట్టుకుంటారు, ఈ సినిమాలో కూడా ఆయన నటన హైలైట్‌గా నిలిచింది. ఓటీటీలో ఇలాంటి యూత్ ఫుల్ సినిమాలు బాగా క్లిక్ అవుతుంటాయి, కాబట్టి ప్రైమ్ వీడియోలో ఈ సినిమా మంచి వ్యూస్ సాధించే అవకాశం ఉంది అంటున్నారు ఫాన్స్.

# రెడ్ డ్రెస్ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మీనూ!



టాలీవుడ్‌లో ఇప్పుడు ఎక్కడ చూసినా మీనాక్షి చౌదరి పేరే వినిపిస్తోంది. అందం, అభినయం కలగలిపిన ఈ ముద్దుగుమ్మ వరుస హిట్లతో దూసుకుపోతోంది. కేవలం సినిమాల్లోనే కాకుండా సోషల్ మీడియాలో కూడా అమ్మడు చేసే సందడి అంతా ఇంతా కాదు. తాజాగా రెడ్ కలర్ డ్రెస్సులో మీనాక్షి షేర్ చేసిన ఫొటోలు నెట్టింట సెగలు పుట్టిస్తున్నాయి. ఆ ఎర్రటి డ్రెస్సులో మెరిసిపోతున్న ఆమెను చూసి ఫ్యాన్స్ 'రెడ్ డ్రెస్ అందాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న మీనూ' అంటూ కామెంట్లతో ముంచెత్తుతున్నారు. ఆ విశేషాలు చూద్దాం స్పోర్ట్స్ స్టార్ నుండి మిస్ ఇండియా వరకు: మీనాక్షి ప్రయాణం నిజంగా ఒక స్ఫూర్తి అని చెప్పాలి. కేవలం గ్లామర్ ఫీల్డ్‌లోనే కాదు, చదువుకునే రోజుల్లోనే ఆమె స్టేట్ లెవల్ స్విమ్మర్ మరియు బ్యాడ్మింటన్ ప్లేయర్‌గా సత్తా చాటింది. ఆ క్రీడా స్ఫూర్తే ఆమెను అందాల పోటీల వైపు నడిపించింది. 2018లో ఫెమినా మిస్ ఇండియా హర్యానాగా ఎంపికై, ఆ తర్వాత మిస్ గ్రాండ్ ఇంటర్నేషనల్ పోటీల్లో ఇండియా తరపున రిప్రజెంట్ చేసి ఫస్ట్ రన్నరప్‌గా నిలిచింది. ఈ విజయాలే ఆమెకు సినిమా ఇండస్ట్రీ వైపు అడుగులు వేయించాయి. చూస్తుంటే ఈ భామ ఆల్ రౌండర్ అనిపించుకుంటోంది కదా!టాలీవుడ్ లక్కీ గాళ్ – వరుస హిట్లతో జోరు: గతేడాది వరకు ఒక లెక్క.. ఇప్పుడు ఒక లెక్క అన్నట్లుగా మీనాక్షి కెరీర్ సాగుతోంది. ఇక 'మట్కా', 'మెకానిక్ రాకీ' వంటి చిత్రాల్లోనూ తనదైన నటనతో ఆకట్టుకుంది. 2024లో సూపర్ స్టార్ మహేష్ బాబు సరసన 'గుంటూరు కారం'లో మెరిసిన ఈ బ్యూటీ, ఆ తర్వాత 'లక్కీ భాస్కర్'తో కెరీర్‌లోనే భారీ బ్లాక్ బస్టర్‌ను తన ఖాతాలో వేసుకుంది. ఇక 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' ఈ ఏడాది సంక్రాంతికి అనగనగ ఓక రాజు సినిమాతో ఆమె హిట్ ట్రాక్ కంటిన్యూ చేస్తోంది. అందుకే ఇప్పుడు మేకర్స్ అందరూ మీనాక్షిని తమ సినిమాల్లో ఉండేలా చూసుకుంటున్నారు. రెడ్ హాట్ ఫొటోషూట్ – ఫ్యాన్స్ ఫిదా: సినిమాలతో ఎంత బిజీగా ఉన్నా తన ఫాలోవర్ల కోసం క్రమం తప్పకుండా సోషల్ మీడియాలో అప్‌డేట్స్ ఇస్తూనే ఉంటుంది మీనాక్షి. తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో ఆమె పోస్ట్ చేసిన రెడ్ డ్రెస్ ఫొటోలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ డ్రెస్సులో ఆమె కనిపిస్తున్న తీరు, ఆ కాన్ఫిడెన్స్ చూస్తుంటే నిజంగానే మతి పోగొట్టేలా ఉంది. ట్రెడిషనల్ లుక్‌లో అయినా, ఇలాంటి హాట్ మోడ్రన్ లుక్‌లో అయినా మీనాక్షి స్టైల్ చాలా క్లాసీగా ఉంటుంది. అందుకే ఆమె ఫాలోవర్స్ సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది.






Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications**, D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940**, e-mail: **sreechakratelugu@gmail.com.**